# హైదరాబాద్ పల్స్
జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...

epaper.hyderabadpulsenews.in



విలేకరులు కావలెను

హైదరాబాద్ పల్స్

“ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం” అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాడ్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్

- Dr. RAHUL KUMAR 9989834020

- K. Naveen Kumar 94406 53413

www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad



సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 210 | పేజీలు : 08 | సోమవారం | 10-08-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.


## ఇరాన్‌తో యుద్ధం.. నిండుకుంటున్న అమెరికా ఆయుధాలు

ఇరాన్‌తో కొన్ని నెలలుగా కొనసాగుతున్న యుద్ధం కారణంగా అమెరికాలో కీలకమైన క్షిపణి నిరోధక వ్యవస్థలు (మిస్సైల్ ఇంటర్‌సెప్టర్లు), ఇతర ఆయుధాల నిల్వలు గణనీయంగా తగ్గిపోయాయని అమెరికా రక్షణ శాఖ మాజీ కార్యదర్శి మార్క్ ఎస్పర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఆయుధ నిల్వలను వేగంగా భర్తీ చేయలేకపోవడం, ఇతర ముప్పులను ఎదుర్కోవడంలో సైనిక సంసిద్ధతపై ఇది ప్రభావం చూపుతుందని ఆయన హెచ్చరించారు.ట్రంప్ హయాంలో రక్షణ మంత్రిగా పనిచేసిన ఎస్పర్, ఆదివారం ‘ఏబీసీ న్యూస్’తో మాట్లాడుతూ.. పేట్రియాట్, థాడ్ వంటి ఇంటర్‌సెప్టర్ల కొరత చాలా తీవ్రంగా ఉందని తెలిపారు. “ప్రచ్ఛన్నయుద్ధం ముగిశాక తీసుకున్న నిర్ణయాలు, ఆ తర్వాత ఉక్రెయిన్‌కు ఆయుధాలు ఇవ్వడంతో ఈ పరిస్థితి మొదలైంది. గత ఆరు, ఏడు నెలలుగా ఇరాన్‌తో యుద్ధం వల్ల మన నిల్వలు మరింత తగ్గాయి” అని ఆయన వివరించారు. అమెరికా ఆయుధ నిల్వలు తగ్గడం చైనాకు తప్పుడు సంకేతాలు పంపుతుందని, ఇది తమ దేశ నిరోధక సామర్థ్యాన్ని దెబ్బతీస్తుందని ఆయన ఆందోళన చెందారు.క్షీణించిన నిల్వలను భర్తీ చేసేందుకు పెంటగాన్ అదనంగా 67 బిలియన్ డాలర్ల నిధులను కోరుతోంది. అయితే, ఇరాన్‌తో యుద్ధం ముగిసే వరకు అదనపు నిధులను వ్యతిరేకిస్తానని డెమొక్రాటిక్ సెనేటర్ క్రిస్ మర్ఫీ తెలిపారు. “మనం దాదాపు అన్ని ఇంటర్‌సెప్టర్లను, తొమాహాక్‌లను వాడేశాం. ఇది అమెరికాను ప్రమాదకర స్థితిలో ఉంచింది” అని ఆయన వ్యాఖ్యానించారు.



మరోవైపు, రిపబ్లికన్ సెనేటర్ జిమ్ బ్యాంక్స్ ఇరాన్ విధానాలపై ట్రంప్‌ను సమర్థించారు. ఇరాన్ అణ్వాయుధం పొందకుండా నిరోధించడమే ట్రంప్ లక్ష్యమని అన్నారు.ఆయుధాల ఉత్పత్తిని వేగవంతం చేయాలని రక్షణ సంస్థలపై ప్రభుత్వం ఒత్తిడి తెస్తున్నప్పటికీ, దీనికి తక్షణ పరిష్కారం లేదని ఎస్పర్ స్పష్టం చేశారు. “ఒక పేట్రియాట్ క్షిపణిని నిర్మించడానికి రెండేళ్లు పడుతుంది. కాబట్టి ఇప్పుడు ఏ చర్యలు తీసుకున్నా స్వల్పకాలంలో ప్రయోజనం ఉండదు” అని ఆయన పేర్కొన్నారు. విమానాలు, క్రూయిజ్ క్షిపణులను అడ్డుకోవడానికి పేట్రియాట్, బాలిస్టిక్ క్షిపణులను తుది దశలో కూల్చివేయడానికి థాడ్ వ్యవస్థలు అమెరికా రక్షణకు కీలకం.

## ఇవాళ జరిగిన దాడిలో చనిపోయి ఉండేదాన్ని: మమతా బెనర్జీ

పశ్చిమ బెంగాల్‌లో రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రయాణిస్తున్న కారుపై నిరసనకారులు దాడికి పాల్పడ్డారు. కోల్‌కతా సమీపంలోని ఉత్తర 24 పరగణాల జిల్లా హాలిసహర్‌లో ఈ ఘటన తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఆమె కాన్వాయ్‌పై కొందరు రాళ్లు, ఇటుకలు, వాటర్ బాటిళ్లు విసిరారు.

పోలీసు కస్టడీలో మరణించినట్లు భావిస్తున్న తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) కార్యకర్త బిర్జూ కియోట్ కుటుంబాన్ని పరామర్శించేందుకు మమతా బెనర్జీ వెళుతుండగా ఈ సంఘటన చోటుచేసుకుంది. దోపిడీ ఆరోపణలపై అరెస్టయిన బిర్జూ, పోలీసుల కస్టడీలో మరణించాడు. ఈ నేపథ్యంలో, మమత పర్యటనను వ్యతిరేకిస్తూ స్థానికులు పెద్ద ఎత్తున నిరసనకు దిగారు. ఆమె కారును చుట్టుముట్టి, దానిపై బురద పూశారు. “చోర్ భగావో” (దొంగను తరిమేయండి) అంటూ నినాదాలు చేశారు.ఈ దాడిపై మమతా బెనర్జీ తీవ్రంగా స్పందించారు. పోలీసుల సమక్షంలోనే గుర్తుతెలియని వ్యక్తులు తన వాహనంపై రాళ్లతో దాడి చేశారని ఆమె ఆరోపించారు. “కారు అద్దాలు మూసి ఉండటంతో ప్రాణాలతో బయటపడ్డాను. లేదంటే ఆ రాళ్లు తలకు తగిలి నా తల పగిలిపోయేది” అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారని, వారు కేవలం అధికార బీజేపీకి మాత్రమే రక్షణ కల్పిస్తున్నారని మండిపడ్డారు. ఆమెతో పాటు ఉన్న లోక్‌సభ ఎంపీ కల్యాణ్ బెనర్జీ, రాజ్యసభ ఎంపీ డోలా సేన్ కూడా అధికారుల వైఫల్యాన్ని విమర్శించారు.ఈ



ఘటనను రాష్ట్ర బీజేపీ చీఫ్ సమీక్ భట్టాచార్య ఖండించారు. ఈ దాడితో తమ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన పోలీసులను డిమాండ్ చేశారు.అయితే, సీఎం సువేందు అధికారి దీన్ని మమత సృష్టించిన డ్రామాగా అభివర్ణించారు. కస్టడీ మరణాన్ని రాజకీయం చేసేందుకే మమత బలవంతంగా ఆ ప్రాంతానికి వెళ్లారని ఆరోపించారు. మృతుడి కుటుంబ సభ్యులు అధికారుల తీరుపై సంతృప్తి చెందారని, మరణానికి కచ్చితమైన కారణం తెలియాలని మాత్రమే వారు కోరుకుంటున్నారని తెలిపారు. తన పర్యటనతో మమత ప్రజా జీవితానికి ఆటంకం కలిగించారని విమర్శించారు.ఇటీవలే మమత మేనల్లుడు అభిషేక్ బెనర్జీపై కూడా ఆయన నియోజకవర్గంలో దాడి జరిగిన నేపథ్యంలో, తాజా ఘటనతో రాష్ట్రంలో రాజకీయ ఉద్రిక్తతలు మరింత పెరిగాయి

## పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబానికి కేసీఆర్ పరామర్శ.. రూ.2.25 కోట్ల ఆర్థిక సాయం అందజేత



బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వరంగల్ జిల్లా నల్లబెల్లిలో పర్యటించారు. ఇటీవల అనారోగ్యంతో కన్నుమూసిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి దశదినకర్మ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుదర్శన్‌రెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించి, వారికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పార్టీ ప్రకటించిన రూ. 2.25 కోట్ల ఆర్థిక సాయానికి సంబంధించిన చెక్కులను కేసీఆర్ స్వయంగా సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు.నల్లబెల్లిలోని నివాసానికి చేరుకున్న కేసీఆర్, తొలుత సుదర్శన్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడారు. సుదర్శన్‌రెడ్డితో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుని కేసీఆర్ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. సుదర్శన్‌రెడ్డి అత్యంత సాదాసీదా జీవితం గడిపారని, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన మంచి నేత అని కొనియాడారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటని విచారం వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ పార్టీ తరఫున ప్రకటించిన ఆర్థిక సాయంలో భాగంగా సుదర్శన్‌రెడ్డి ఇద్దరు పిల్లల పేరున చెరో రూ. 1 కోటి, ఆయన తల్లి అమృతమ్మ సంరక్షణ కోసం రూ. 25 లక్షల చెక్కులను కేసీఆర్ అందించారు. పిల్లల చదువులు, భవిష్యత్తుతో పాటు కుటుంబ సంక్షేమ బాధ్యతలను పార్టీ నిరంతరం పర్యవేక్షిస్తుందని స్పష్టం చేశారు. కుటుంబానికి అన్ని విధాలా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.కేసీఆర్ రాక సందర్భంగా నల్లబెల్లికి బీఆర్ఎస్ శ్రేణులు, నాయకులు, అభిమానులు భారీగా తరలివచ్చారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి నివాసం వద్ద జనం కిక్కిరిసిపోవడంతో స్వల్ప తోపులాట చోటుచేసుకుంది. దీంతో పోలీసులు రంగప్రవేశం చేసి, పరిస్థితిని అదుపులోకి తెచ్చి కేసీఆర్ కాన్వాయ్‌కు దారి కల్పించారు. కేసీఆర్ వెంట పలువురు పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## బంగారం ధరల జోరు.. తెలుగు రాష్ట్రాల్లో నేటి రేట్లు ఇలా



బంగారం ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. గత వారం భారీగా పెరిగిన పసిడి ధరలు, ఈ వారం కూడా అదే ధోరణి కొనసాగిస్తున్నాయి. సోమవారం (ఆగస్టు 10) ఉదయం నాటికి హైదరాబాద్ మార్కెట్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 1,52,340 గా ఉండగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ. 1,39,640 వద్ద స్థిరపడింది.గత వారం బంగారం ధరలు దాదాపు 8 శాతం మేర పెరిగాయి. ఈ పెరుగుదల ఇలాగే కొనసాగితే, త్వరలోనే 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 1,60,000 మార్కును చేరుకోవచ్చని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు.తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో ధరలు దాదాపు ఒకే విధంగా ఉన్నాయి. తెలంగాణలోని వరంగల్, నిజామాబాద్, ఖమ్మం ప్రాంతాల్లో హైదరాబాద్ తరహాలోనే ధరలు కొనసాగుతుండగా, ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు, తిరుపతి వంటి నగరాల్లో 24 క్యారెట్ల బంగారం ధర రూ. 1,52,370 గా నమోదైంది. అయితే 22 క్యారెట్ల ధర మాత్రం అన్నిచోట్లా ఒకేలా ఉంది.దేశంలోని ఇతర ప్రధాన నగరాలను పరిశీలిస్తే.. ఢిల్లీ, జైపూర్, లక్నోలలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర అత్యధికంగా రూ. 1,52,540 వద్ద కొనసాగుతోంది. ముంబై, బెంగళూరు, కోల్‌కతాలలో హైదరాబాద్ తరహా ధరలే ఉండగా, చెన్నైలో మాత్రం రూ. 1,51,630 వద్ద విక్రయాలు జరుగుతున్నాయి. స్థానిక నగల దుకాణాలను బట్టి ఈ ధరల్లో స్వల్ప మార్పులు ఉండే అవకాశం ఉంది.

## ఆదివాసీలతో కలిసి డప్పు కొట్టిన చంద్రబాబు.. ఉత్సాహంగా ధింసా స్టెప్పులేసిన సీఎం

అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. గిరిజన సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ వారితో మమేకమయ్యారు. డప్పు వాయిస్తూ, ధింసా నృత్యకారులతో కలిసి అడుగులు వేస్తూ అందరినీ ఉత్సాహపరిచారు. ఆదివారం విజయవాడలోని అంబేడ్కర్ కళావేదికలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి హాజరైన చంద్రబాబుకు గిరిజన మహిళలు, మంత్రి సంధ్యారాణి, ఇతర నేతలు ఘనస్వాగతం పలికారు. సంప్రదాయ ధింసా నృత్యం, డప్పు వాయిద్యాల నడుమ సీఎం వేదిక వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా డప్పు చేతబట్టి వాయించి సభలో కొత్త ఉత్తేజం నింపారు.అంతకుముందు, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు విగ్రహానికి ముఖ్యమంత్రి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సభను ఉద్దేశించి ప్రసంగించిన ఆయన, ప్రతి పౌరుడూ దేశం, రాష్ట్రం, గ్రామం, కుటుంబం కోసం ఓ సంకల్పం తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రకృతిని ఆరాధిస్తూ, సంప్రదాయాలను కాపాడుతున్న గిరిజనులకు అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సాధిస్తారని కొనియాడారు. సామాన్య ఆదివాసీ మహిళ ద్రౌపదీ ముర్ము రాష్ట్రపతి స్థాయికి ఎదగడమే దీనికి నిదర్శనమని గుర్తుచేశారు.“మన సంకల్పమే మనకు ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చి ఉన్నత శిఖరాలకు చేరుస్తుంది. అబ్దుల్ కలాం, ఎన్టీఆర్, ప్రధాని మోదీ వంటి ఎందరో సామాన్యులే సంకల్ప బలంతో అసాధారణ విజయాలు సాధించారు” అని చంద్రబాబు అన్నారు. “నేను, నా దేశం, నా రాష్ట్రం అనే భావనతో ప్రతి ఒక్కరూ సంకల్పం తీసుకుంటేనే అభివృద్ధి సాధ్యమవుతుంది. 2047 నాటికి స్వర్ణాంధ్రప్రదేశ్ సాధించాలనేది నా సంకల్పం” అని స్పష్టం చేశారు.ఒక రైతు పంట పండించినా, ఒక



విద్యార్థి బాగా చదివినా, ఉద్యోగి నిబద్ధతతో పనిచేసినా అదంతా దేశ నిర్మాణంలో భాగమేనని ఆయన వివరించారు. “వ్యక్తిగతంగా విజయం సాధించడం కూడా దేశ నిర్మాణంలో భాగమే. పనిచేసే ప్రతి వ్యక్తీ సమాజానికి ఆస్తి. అందరి గెలుపే దేశం గెలుపు” అని చంద్రబాబు ఉద్ఘాటించారు. ప్రధాని మోదీ ‘వికసిత్ భారత్’ దార్శనికతకు అనుగుణంగా, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత విజన్‌తో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు

# ‘ప్రమోషన్స్ వేస్ట్ ఖర్చు పబ్లిసిటీతో పైసా ఉపయోగం లేదు!

సినిమాలోని కంటెంట్‌ను జనాల్లోకి తీసుకెళ్లేందుకు మేకర్స్ రిలీజ్ అయ్యేంత వరకూ విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రమోషన్స్, హోర్డింగ్స్, ప్రీ రిలీజ్ ఈవెంట్స్, స్పెషల్ చిట్‌చాట్, ట్రైలర్ లాంచ్ కార్యక్రమాలు, సోషల్ మీడియాలో పోస్టింగులు ఇలా సినిమాకు డిఫరెంట్‌గా ప్రచారాన్ని కల్పిస్తున్నారు. కానీ వీటివల్ల ఏ మాత్రం ఉపయోగం లేదని యువ చిత్ర నిర్మాత నాగవంశీ ఓ ఇంటర్వ్యూలో షాకింగ్ కామెంట్స్ చేశారు.

**కంటెంట్ తోనే ఆ సినిమాలకు వసూళ్లు**

‘నేను సంవత్సరానికి 4 సినిమాలు రిలీజ్ చేస్తున్నాను. ఆ అనుభవంతో చెబుతున్నా, ప్రమోషన్స్‌కు ఖర్చుపెట్టే ప్రతి రూపాయి కూడా వృథానే. డబ్బులు పెట్టి చేసే పబ్లిసిటీ వల్ల ఒక్క టికెట్ కూడా తెగదు. ప్రీ రిలీజ్ ఈవెంట్‌తో కూడా టికెట్స్ అమ్ముడుపోవు. ప్రేక్షకులకు నేచురల్‌గా టీజర్, ట్రైలర్ నచ్చి థియేటర్‌కు రావాలి. కానీ, ఇలాంటి ప్రమోషన్స్ వల్ల ప్రయోజనం లేదు. ‘వీరభద్రుడు’, ‘బ్లాస్ట్’, ‘లెనిన్’, ‘చెన్నై లవ్‌స్టోరీ’ ఈ సినిమాల మార్నింగ్ షో కలెక్షన్, సెకండ్ షో కలెక్షన్స్‌కు అసలు సంబంధం లేదు. మార్నింగ్, మ్యాట్నీ, ఫస్ట్ షో కలిపితే ఎన్ని వసూళ్లు వచ్చాయో దానికి మించి సెకండ్ షో కలెక్ట్ చేసింది. ఈ వసూళ్లు పబ్లిసిటీతో కాదు, కంటెంట్ వల్ల వచ్చాయి. సినిమాకు మంచి టాక్ బయటకు వెళ్లడంతో కలెక్షన్స్ పెరిగాయి’ అని నాగవంశీ పేర్కొన్నారు.

**కలెక్షన్స్ పోస్టర్‌పై షాకింగ్ కామెంట్స్**

సినిమా పోస్టర్లపై వేసే కలెక్షన్స్ నంబర్ల గురించి నాగవంశీ షాకింగ్ కామెంట్స్ చేశారు. అవన్నీ ఒరిజినల్ నెంబర్లు కాదని మరోసారి చెప్పారు. కానీ, ఒరిజినల్ కలెక్షన్లకు, పోస్టర్ నంబర్లకు పెద్దగా తేడా ఉందని క్లారిటీ ఇచ్చారు. ఈ విషయం ఇన్‌కమ్ ట్యాక్స్ అధికారులకు కూడా తెలుసని అన్నారు.

**నా సినిమాల్లో 90 శాతం అలా జరగలేదు- వంశీ**

సినిమా ఇండస్ట్రీలో ముందుగా రిలీజ్ డేట్ ఫిక్స్ చేసుకుని ఆ తర్వాత వాయిదా పడటంపైనా నాగవంశీ మాట్లాడారు. తన సినిమాలు 90 శాతం చెప్పిన తేదీకి రాలేదని ఆయన అన్నారు. కాకపోతే ఇందులో కొన్ని ఇబ్బందులు కూడా ఉంటాయని చెప్పారు. అనుకున్న డేట్‌కు సినిమా రాకపోతే ఓటీటీ డీల్‌పై ఎఫెక్ట్ పడుతుందని తెలిపారు. మూవీ డిలే అయితే డీల్ క్యాన్సిల్ కావడం లేదా ముందుగా అనుకున్న రేట్ తగ్గిస్తారని పేర్కొన్నారు.

విజయవంతమైన సినిమాలకు సీక్వెల్స్ తెరకెక్కించడంపైనా నాగవంశీ వివరించారు. ‘మేం ఒక రెండు ఫ్రాంచైజీలను డెవలప్ చేశాం. అవి డీజే స్కేర్, టిల్లు స్క్వేర్. ఫ్రెష్‌గా స్టోరీ అంటే దాని ప్రాసెస్ వేరే ఉంటుంది. కానీ సీక్వెల్ విషయానికి వచ్చే సరికి ఉదాహరణకు టిల్లు క్యారెక్టరైజేషన్ బేస్ చేసుకునే మొత్తం సినిమాను తీస్తాం. పార్ట్1లో ఒక అమ్మాయి మోసం చేసింది. ఇక పార్ట్2లో మరో అమ్మాయి వల్ల టిల్లు మోసపోతాడు. ఇలా హీరో క్యారెక్టరైజేషన్ ఆధారంగానే సినిమా అంతా జర్నీ అవుతుంది’ అని నిర్మాత నాగవంశీ అన్నారు.

**విశ్వనాథ్ అండ్ సన్స్ పక్కా హిట్ బొమ్మ – నాగవంశీ**



సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ప్రతిష్ఠాత్మకంగా రూపొందిన విశ్వనాథ్ అండ్ సన్స్ సినిమా ఆగస్టు 14న రిలీజ్ కానుంది. కోలీవుడ్ స్టార్ సూర్య నటించిన ఈ ఫ్యామిలీ డ్రామా మంచి విజయం సాధిస్తుందనే నమ్మకం ఉందని అన్నారు. కానీ ఇది రేంజ్‌కు వెళ్తుందనేది మాత్రం నిర్ణయించలేనన్నారు. ఈ సినిమా అందరినీ ఆకట్టుకునే ఓ మంచి చిత్రంగా నిలుస్తుందని నాగవంశీ ధీమా వ్యక్తం చేశారు.

## మహిళా జట్టు వైస్ కెప్టెన్ గార్డ్‌నర్‌పై మాజీ భార్య సంచలన ఆరోపణలు



ఆస్ట్రేలియా మహిళా క్రికెట్‌లో పెద్ద వివాదం రాజుకుంది. గతంలో స్వలింగ వివాహం చేసుకున్న జట్టు వైస్ కెప్టెన్ ఆష్లే గార్డ్‌నర్‌పై ఆమె మాజీ భార్య మోనికా రైట్ సంచలన ఆరోపణలు చేసింది. సహచర ప్లేయర్ జార్జియా వోల్‌తో గార్డ్‌నర్‌కు వివాహేతర సంబంధం ఉందని ఆరోపించిన రైట్, ఆమెను తక్షణమే వైస్ కెప్టెన్సీ బాధ్యతల నుంచి తొలగించాలని డిమాండ్ చేసింది. ఈ వ్యవహారంలో క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) ఎందుకు మౌనంగా ఉంటోందంటూ ఆమె ప్రశ్నించింది.కోడ్ స్పోర్ట్స్‌తో మాట్లాడిన మోనికా రైట్.. “దేశానికి ప్రాతినిధ్యం వహించే గౌరవం దక్కినప్పుడు, రోల్ మోడల్‌గా ఉన్నప్పుడు ఉన్నత నైతిక విలువలను పాటించాల్సిన బాధ్యత ఉంటుంది. ఈ విషయంలో క్రికెట్ ఆస్ట్రేలియా ఎందుకు బహిరంగంగా స్పందించడం లేదో నాకు అర్థం కావడం లేదు. వారి మౌనం ఆష్లే, జార్జియా చర్యలను సమర్థించినట్లేనా? జూనియర్ సభ్యురాలితో ఎఫైర్ పెట్టుకుని, నాయకత్వ పదవిలో ఎలా కొనసాగుతారు? కెప్టెన్లు ప్రమాణాలను నెలకొల్పాలి, కానీ ఈ ప్రవర్తన అందుకు విరుద్ధంగా ఉంది” అని రైట్ తీవ్రంగా విమర్శించింది.ఈ ఆరోపణలపై క్రికెట్ ఆస్ట్రేలియా స్పందిస్తూ.. ఇది ‘వ్యక్తిగత విషయం’ అని పేర్కొంది. “మా సిబ్బంది మధ్య అన్ని సంబంధాలు మా ‘రెస్పెక్ట్ ఎట్ వర్క్’ పాలసీకి అనుగుణంగా ఉండేలా చూసుకుంటాం. నాయకత్వ బాధ్యతలకు మద్దతుగా, జట్టు ప్రక్రియల సమగ్రతను కాపాడటానికి అవసరమైన కాన్ఫ్లిక్ట్-ఆఫ్-ఇంటరెస్ట్ ఏర్పాట్లు కూడా ఇందులో భాగంగా ఉంటాయి” అని సీఏ ఒక ప్రకటనలో తెలిపింది.‘డైలీ మెయిల్’ కథనం ప్రకారం.. ఆష్లే గార్డ్‌నర్, మోనికా రైట్‌లకు 2025 ఏప్రిల్ లో స్వలింగ వివాహం జరిగింది. 2025లో భారత్‌లో జరిగిన మహిళల వన్డే ప్రపంచకప్ సమయంలో గార్డ్‌నర్, జార్జియా వోల్‌తో సంబంధం పెట్టుకుందని రైట్ ఆరోపించడంతో వీరి బంధం దెబ్బతింది. అప్పటి నుంచి వీరిద్దరూ విడిపోయారు.ఈ వివాదం నడుమ గార్డ్‌నర్‌కు ఆమె ఉమెన్స్ బిగ్ బాష్ లీగ్ (డబ్ల్యూబీబీఎల్) ఫ్రాంచైజీ సిడ్నీ సిక్సర్స్ మద్దతుగా నిలిచింది. సిక్సర్స్ జీఎం, ఆస్ట్రేలియా మాజీ ప్లేయర్ రాచెల్ హేన్స్ మాట్లాడుతూ.. “ఆమె వ్యక్తిగత జీవితంపై నేను వ్యాఖ్యానించను. నేను ఆమెతో టచ్‌లో ఉన్నాను. మేము ఆమెకు మద్దతుగా ఇక్కడ ఉన్నామని ఆమెకు తెలుసు. మా క్లబ్‌లో ఆమె ఒక ముఖ్యమైన, గౌరవనీయమైన క్రీడాకారిణి” అని తెలిపింది.

## SPORTS

## శ్రీలంక సిరీస్‌కు ముందు టీమిండియాకు మరో షాక్..

## సాయి సుదర్శన్ దూరం!




శ్రీలంకతో జరగనున్న రెండు టెస్టుల సిరీస్‌కు ముందు టీమిండియాకు మరో ఎదురుదెబ్బ తగిలింది. బ్యాటర్ సాయి సుదర్శన్ గాయం కారణంగా సిరీస్‌కు దూరమయ్యాడు. దీంతో కీలకమైన నంబర్-3 స్థానంపై జట్టు మేనేజ్‌మెంట్ మరోసారి ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడింది.టెస్టుల్లో సుదర్శన్ అరంగేట్రం చేసిన తర్వాత మూడో స్థానంలో భారత్ ప్రధాన ఎంపికగా మారాడు. అయితే ఆ స్థానాన్ని పూర్తిగా సుస్థిరం చేసుకోకముందే గాయం కారణంగా సిరీస్‌కు దూరమయ్యాడు. ప్రస్తుతం జరుగుతున్న వార్మప్ మ్యాచ్‌లో దేవదత్ పడిక్కల్ సెంచరీ చేయడంతో అతడికి మూడో స్థానంలో అవకాశం వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి.సుదర్శన్‌కు ముందు స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా కూడా ఈ సిరీస్‌కు దూరమయ్యాడు. హర్షిత్ రాణా, నితీశ్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్ కూడా గాయాలతో అందుబాటులో లేరు. దీంతో శ్రీలంక పర్యటనకు భారత్ కీలక ఆటగాళ్లు లేకుండానే బరిలోకి దిగనుంది.సుదర్శన్ ఎంపిక సమయంలోనే అతడి ఫిట్‌నెస్‌పై సందేహాలు ఉన్నాయి. కాలి గాయం నుంచి కోలుకుంటున్న అతడికి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నుంచి ఫిట్‌నెస్ క్లియరెన్స్ రావాల్సి ఉంది. తాజాగా అతడు సిరీస్‌కు పూర్తిగా దూరమైనట్లు తేలింది.రెండు టెస్టుల సిరీస్ ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ పరంగా భారత్‌కు కీలకం. ప్రస్తుతం భారత్ ఐదో స్థానంలో ఉంది. శ్రీలంక ఆరో స్థానంలో ఉంది. 2027 డబ్ల్యూటీసీ ఫైనల్ రేసులో ముందుకు వెళ్లాలంటే ఇరు జట్లకు ఈ సిరీస్‌లో పాయింట్లు కీలకం.సుదర్శన్ గైర్హాజరీతో భారత్ బ్యాటింగ్ కూర్పులో మార్పులు తప్పనిసరయ్యాయి. పడిక్కల్ సెంచరీ చేయడంతో నంబర్-3 స్థానానికి పోటీ ఆసక్తికరంగా మారింది. మరోవైపు కీలక బౌలర్లు దూరం కావడంతో శ్రీలంక సిరీస్ టీమిండియా బెంచ్ బలానికి పరీక్షగా మారను

## వైభవ్ సూర్యవంశీని చూసి ధావన్ ఫిదా..

## ఆ ఒక్క లక్షణమే కారణమట!

యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీపై భారత మాజీ క్రికెటర్ శిఖర్ ధావన్ ప్రశంసలు కురిపించారు. 15 ఏళ్ల వయసులోనే అంతర్జాతీయ స్థాయిలో రాణించడం గొప్ప విషయమని అన్నారు. షాట్లు ఆడే నైపుణ్యం ఉండటం ఒకటైతే.. వాటిని ఆడే ధైర్యం ఉండటం మరో విషయమని చెప్పారు.“వైభవ్ అద్భుతంగా బ్యాటింగ్ చేస్తున్నాడు. 15 లేదా 16 ఏళ్లకే అంతర్జాతీయ స్థాయికి చేరడం చాలా గొప్ప విషయం. ఐపీఎల్‌లోనూ అతడు అద్భుతంగా ఆడాడు. ఫోర్లు, సిక్సర్లు కొట్టే విధానం ఆకట్టుకుంటోంది. నైపుణ్యం ఉండటం ఒక విషయం. కానీ 15 ఏళ్ల వయసులోనే ఆ షాట్లు ఆడే ధైర్యం ఉండటం చాలా ప్రత్యేకం” అని ధావన్ అన్నారు.ఇటీవల జింబాబ్వేతో జరిగిన మూడు టీ20ల్లో వైభవ్ 151 పరుగులు చేశాడు. దీంతో తొలిసారి ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ అవార్డు అందుకున్నాడు. ఈ సిరీస్‌ను భారత్ 3-0తో గెలిచింది. అంతకుముందు ఇంగ్లండ్‌తో సిరీస్‌లో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన వైభవ్.. టీమిండియా తరఫున ఆడిన అతి పిన్న వయస్కుడిగా నిలిచాడు.ఐపీఎల్ 2026లో రాజస్థాన్ రాయల్స్ తరఫున వైభవ్ 776 పరుగులు చేశాడు. 237.30 స్ట్రైక్‌రేట్‌తో బ్యాటింగ్ చేశాడు. ఒక సెంచరీ, ఐదు అర్ధ సెంచరీలు సాధించాడు. టోర్నీలో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచి ఆరెంజ్ క్యాప్ అందుకున్నాడు. ఎమర్జింగ్ ప్లేయర్, మోస్ట్ వాల్యూబుల్ ప్లేయర్ సహా పలు అవార్డులు గెలుచుకున్నాడు. అండర్-19 ప్రపంచకప్‌లోనూ 439 పరుగులతో ప్లేయర్ ఆఫ్ ద టోర్నమెంట్‌గా నిలిచాడు.ఇదిలా ఉండగా.. ధావన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఢిల్లీలోని పితంపురలో ఓ పాఠశాలలో స్టెమ్ ల్యాబ్‌ను ప్రారంభించారు. సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, గణితంపై విద్యార్థులకు ప్రాక్టికల్ అవగాహన






కల్పించడమే దీని లక్ష్యం. ఈ ల్యాబ్‌తో 2,500 మందికి పైగా విద్యార్థులకు ప్రయోజనం కలగనుంది. డిజిటల్ విద్యా కార్యక్రమాల ద్వారా ఇప్పటికే 50 వేల మంది పిల్లలకు తమ ఫౌండేషన్ చేరువైందని ధావన్ తెలిపారు

# భక్తిశ్రద్ధల మధ్య నల్లపోచమ్మకు బొడ్డుపల్లి కుటుంబం బోనం

హైదరాబాద్ పల్స్, ఆగస్టు 09, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి :
పి.బి. నగర్: బోనాల పండుగను పురస్కరించుకుని శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ మరియు రేణుక ఎల్లమ్మ ఆలయంలో ఆదివారం ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. బొడ్డుపల్లి ఉపేంద్రం కుటుంబ సభ్యులు ఆదివారం అమ్మవారిని దర్శించుకుని సంప్రదాయబద్ధంగా బోనం సమర్పించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. బోనాల ఉత్సవంలో భాగంగా కుటుంబ సభ్యులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ కుటుంబ సభ్యుల క్షేమం, ఆరోగ్యం, సుఖసంతోషాల కోసం ప్రార్థనలు చేశారు.



అమ్మవారి ఆలయానికి వచ్చిన భక్తులు భక్తి పారవశ్యంతో పూజా కార్యక్రమాల్లో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. దీంతో ఆలయ పరిసరాలు భక్తుల సందడితో కళకళలాడాయి. ఈ సందర్భంగా బొడ్డుపల్లి ఉపేంద్రం మాట్లాడుతూ.. నల్లపోచమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం ద్వారా అమ్మవారి కృపకు పాత్రులు కావాలని భక్తులను కోరారు. అమ్మవారి దర్శనం అనంతరం కుటుంబ సభ్యులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుని, ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. –

# ప్రజా భద్రత హైమాస్ట్ లైట్ వెలుతురుతోనే సాధ్యం

**మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి సొంతం నిధులతో మక్తగూడ గ్రామంలో హైమాస్ట్ లైట్ ఏర్పాటు**

హైదరాబాద్ పల్స్, ఆగష్టు 09, షాద్నగర్ ప్రతినిధి :
ప్రజా భద్రత హైమాస్ట్ లైట్లతోనే సాధ్య అని కొత్తూరు మండలం మాజీ ఎంపీపీ అన్నింటి మధుసూదన్ రెడ్డి అన్నారు. కొత్తూరు మండలం మక్తగూడ గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన హైమాస్ట్ లైట్ ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల భద్రత దృష్ట్యా ఈ లైట్ ని ఏర్పాటు చేసినట్టు ఆయన పేర్కొన్నారు. గ్రామ ప్రజలు పలువురు మాట్లాడుతూ.. తన సొంత నిధులతో లైట్ ని ఏర్పాటు చేసి గ్రామానికి కొత్త వెలుగు తెచ్చినందుకు హర్షం వ్యక్తం చేసారు. మరియు చుట్టుపక్కల గ్రామపంచాయతీలకు కూడా





ఇలాంటి లైట్లు అందిస్తున్నందుకు ఎంపీపీ మధుసూదన్ రెడ్డిని అభినందనలతో ముంచేత్తారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోకుల శ్రీరాములు, మాజీ సర్పంచ్ కట్న రాజు, వార్డ్ సభ్యులు బోకుల రాజు, కట్న శివ, దయ్యాల శ్రీను, కట్న శ్రీను చందర్ నాయక్, రాందాస్ నాయక్ , శ్రీశైలం, చిందం శేఖర్ దయ్యాల పాండు, గోపాల్ నాయక్, సతీష్ , శ్రీను, రాజు, దయ్యాల మల్లేష్, సుధాకర్, శేఖర్ గౌడ్,రమేష్, వడ్డే రాజు, మల్లేష్, శ్రీను, మిద్దింటి శ్రీను, సర్పంచ్లు చిట్టేడి నర్సింహ రెడ్డి, దశరథ్ నాయక్, మాజీ సర్పంచ్ రవి నాయక్, ఉప్ప సర్పంచ్ శంకర్ నాయక్, మోహన్ నాయక్, జయేందర్ రెడ్డి, పాపి రెడ్డి, మురళీధర్ రెడ్డి, దయానంద్ రెడ్డి, చిర్ర రాజు, నరేష్ నాయక్, మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ జీవో 641 రద్దు కోసం.. 11న మహాధర్నా

**ఎమ్మార్వో కార్యాలయం ఎదుట మహాధర్నాతో ప్రజా గర్జన**

**జేఏసీ కో-కన్వీనర్ బిచ్య నాయక్ పిలుపు**

హైదరాబాద్ పల్స్, ఆగష్టు 09, షాద్నగర్ ప్రతినిధి :
సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్‌కు సంబంధించిన జీవో నంబర్ 641ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 11వ తేదీ మంగళవారం ఎమ్మార్వో కార్యాలయం ఎదుట మహాధర్నా నిర్వహించాలని డంపింగ్ యార్డ్ వ్యతిరేక జేఏసీ నిర్ణయించింది. ఈ మహాధర్నాను భారీ ప్రజా సమీకరణతో విజయవంతం చేసి ప్రభుత్వంపై ప్రజా ఒత్తిడి పెంచాలని నిర్ణయించారు. ఈ పోరాటం రాజకీయ పార్టీలకు సంబంధించినది కాదని, రైతులు, మహిళలు, యువత, ప్రజలందరి భవిష్యత్తుకు సంబంధించిన సమస్యగా జేఏసీ పేర్కొంది. అందుకే పార్టీలకు అతీతంగా ప్రతి గ్రామం, ప్రతి తండా నుంచి ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చింది. జేఏసీ సభ్యులు గ్రామాల్లో ప్రజలను సమీకరించి మహాధర్నాను విజయవంతం చేసేందుకు కార్యాచరణ చేపట్టనున్నారు. జీవో 641 రద్దు అయ్యే వరకు ప్రజా పోరాటం కొనసాగుతుందని జేఏసీ స్పష్టం చేసింది. మహాధర్నాను శాంతియుతంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో విజయవంతం చేయాలని కోరుతూ జేఏసీ కో-కన్వీనర్ బిచ్చా నాయక్ ప్రజలకు పిలుపునిచ్చారు. 11న ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించి ఎమ్మార్వో కార్యాలయం ఎదుటకు తరలిరావాలని, జీవో 641 రద్దు కోసం



ప్రజా గళాన్ని బలంగా వినిపించాలని ఆయన కోరారు.

# కాచారం గ్రామంలో ఎంఆర్పిఎస్, ఎంఎస్పి ఎంఎస్ఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

**మత దురహంకారం కుల వివక్షత సాంఘిక అసమానతలు లేని సమసమాజ నిర్మాణం కోసం నూతన నిర్మాణం**

**ఎంఆర్పిఎస్, ఎంఎస్పి జిల్లా ఇంచార్జీ టైగర్ బిర్రు మహేందర్ మాదిగ**

**ఎంఆర్పిఎస్, ఎంఎస్పి ఆలేరు నియోజకవర్గ ఇంచార్జీ నల్ల చంద్ర స్వామి మాదిగ,**

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 09, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం యాదగిరిగుట్ట మండలంలోని కాచారం గ్రామంలో ఎంఆర్పిఎస్ మండల ఇంచార్జీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ కో-ఇంచార్జ్ లు సుంచు ప్రేమ్ మాదిగ, బీబీనగరం లక్ష్మణ్ మాదిగల ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ సమావేశం నిర్వహించగా ముఖ్య అతిథులుగా హాజరైనటైగర్ బిర్రు మహేందర్ మాదిగ, ఎంఆర్పిఎస్, ఎంఎస్పి జిల్లా ఇంచార్జీ, నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎంఆర్పిఎస్, ఎంఎస్పి ఆలేరు నియోజకవర్గ ఇంచార్జీలు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సమాజంలో ప్రతి పేద కుటుంబానికి ఉపయోగపడే విధంగా ఎన్నో పోరాటాలు చేసి సమాజంలో అన్ని వర్గాల పేద ప్రజలకు ఫలాలు అందించారు జాతి సమగ్ర అభివృద్ధికై అలాగే అన్ని వర్గాలలో పేదల అభివృద్ధికై కూడా ఎమ్మార్పీఎస్ శక్తి వంచన లేకుండా పాటుపడడం ఎమ్మార్పీఎస్ లక్ష్యం



అన్నారు పూలే అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ వారసత్వాన్ని ముందుకు తీసుకు వెళ్లడమే ఎమ్మార్పీఎస్ లక్ష్యమని అన్నారు. అదేవిధంగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, ఎంఎస్ఎఫ్ కాచారం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాబోవు రోజుల్లో సామాజిక ఆర్థిక అసమానతపై మరో పోరాటానికి మాదిగలు సిద్ధంగా ఉండాలని రేపు సమాజానికి మాదిగ జాతి సామాజిక ఉద్యమానికి దిక్సూచిగా ఉండేలా ఉద్యమం నిర్మాణం జరగాలని అన్నారు కాచారం గ్రామంలో ఎంఎస్పి గ్రామ శాఖ అధ్యక్షులు గా బీబీనగరం బాబు మాదిగ, ఎంఆర్పిఎస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా సుంచు నవీన్ మాదిగ, అధికార ప్రతినిధులుగా సుంచు రాజు మాదిగ, బీబీనగరం సురేష్ మాదిగ, ప్రధాన కార్యదర్శులుగా సుంచు కరుణాకర్ మాదిగ, ఒగ్గు భానుప్రసాద్ మాదిగ, ప్రచార కార్యదర్శులుగా నమిలే మధు మాదిగ, గ్యార పరశు రాములు మాదిగ, ఒగ్గు ప్రభాకర్ మాదిగ,ఎంఎస్ఎఫ్ గ్రామ శాఖ అధ్యక్షులు గా సుంచు విజయ్ మాదిగ, అధికార ప్రతినిధి నమిలే సంజయ్ మాదిగ, ప్రధాన కార్యదర్శి గా సుంచు భరత్ మాదిగ, సహాయ కార్యదర్శి గా సుంచు వంశీ మాదిగ , సోషల్ మీడియా అధ్యక్షులు గా ఒగ్గు భాను చందర్ మాదిగ, పి ప్రధాన కార్యదర్శి గా సుంచు దివాకర్ మాదిగ, ప్రధాన కార్యదర్శి వంగపల్లి భాను మాదిగ లు, ముఖ్య సలహాదారులుగా



సుంచు దేవన్న మాదిగ, ఒగ్గు మల్లన్న మాదిగ, బీబీనగరం రాజన్న మాదిగ, సుంచు మల్లన్న మాదిగ, గ్యార మాతయ్య మాదిగలు ఎన్నికయ్యారు ఈ సమావేశంలో మాదిగ పెద్దలు నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి పూజలో పాల్గొన్న బైరి శివకుమార్ గౌడ్


**అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బైరి**

ఆగస్టు 09, దూలపల్లి,హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :
దూలపల్లి డివిజన్ పరిధిలో బోనాల పండుగ సందర్భంగా ప్రత్యేక పూజలు బోనాల పండుగ సందర్భంగా నిర్వహించిన అమ్మవారి ప్రత్యేక పూజా కార్యక్రమంలో 289వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బైరి శివకుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అలాగే పలు కాలనీలో ఆలయాలు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో చింతల నాగరాజు, శేఖర్ యాదవ్, వెంకటేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# పలు ఆలయాలను దర్శించుకున్న మాజీ కౌన్సిలర్ డప్పు కిరణ్


**ఆషాడ బోనాల సందర్బంగా అమ్మ వారికీ ప్రత్యేక పూజలు**



ఆగస్టు 09, కొంపల్లి, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :
దూలపల్లి డివిజన్ పరిధిలోని బోనాల పండుగ సందర్భంగా మాజీ కౌన్సిలర్ డప్పు కిరణ్ పలు ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఆయన, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆలయాల వద్ద భక్తులతో కలిసి బోనాల వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు గరిసె సతీష్, మహేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పోచమ్మ దేవాలయంలో నర్సారెడ్డి భూపతిరెడ్డి ప్రత్యేక పూజలు

**ప్రజలందరికీ అమ్మవారి కృపాకటాక్షాలు ఉండాలి**



ఆగస్టు 09, కొంపల్లి, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి:
పవిత్ర ఆషాడ మాస బోనాల పండుగ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ గండిమైసమ్మ మండలం దూలపల్లి డివిజన్ పరిధిలోని శ్రీ పోచమ్మ దేవాలయంలో పూజలో పాల్గొన్నారు. అనంతరం ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా ప్రజలందరికి బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియచేస్తు, ప్రజలందరికీ అమ్మవారి కృపాకటాక్షాలు ఉండాలని, ప్రతి ఇంటా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని ప్రార్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దూలపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరి శివ కుమార్ గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ డప్పు నరేందర్, చింతల సాయి యాదవ్, దేవి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# పట్టపగలే ఇంట్లోకి చొరబడ్డ దొంగలు

**అర తులం బంగారం, 20 తులాల వెండి, రూ.53 వేల నగదు అపహరణ**

హైదరాబాద్ పల్స్, ఆగస్టు 09, నర్సింహులపేట : పట్టపగలే ఓ ఇంట్లో గుర్తుతెలియని దుండగులు భారీ చోరీకి పాల్పడ్డారు. ఈ ఘటన నర్సింహులపేట మండలంలో ఆదివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని గొపతండాకు చెందిన అజ్మీర రమేష్, అతని భార్య నిర్మల ఇంటికి తాళం వేసి కూలీ పనులకు వెళ్లారు. వారు వెళ్ళింది చూసి ఇంటి తాళం పగల గొట్టారు. పరుపు కింద ఉన్న బీరువా తాళం తీసి నగదు, నగలు అపహరించారు. రమేష్ ఇంటి పక్కన కిరాయికి ఉంటున్న శ్రీను సమాచారం ఇవ్వడంతో అతను ఇంటికి చేరుకున్నాడు. అయితే రమేష్ వచ్చి చూడగా.. ఇంటి తాళం పగల గొట్టి, ఓ బీరువా తెరిచి ఉంది. లోపలికి వెళ్లి పరిశీలించగా.. బీరువాలో ఉన్న రూ. 53వేల నగదుతో పాటు అర తులం బంగారం, 20 తులాల వెండి చోరీ చేసినట్లు గుర్తించారు. ఇంట్లో దొంగతనం జరిగినట్లు గుర్తించిన యజమాని.. వెంటనే



పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఎస్ఐ వెంకన్న క్లూస్ టీంతో ఘటనా స్థలానికి, చేరుకొని దర్యాప్తు చేపట్టారు. రమేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై వెంకన్న తెలిపారు. కాగా పట్టపగలే దోపిడీ జరగడంతో స్థానికులు ఉలిక్కిపడ్డారు. ఇది రెక్కి



నిర్వహించి చేశారా.. లేక తెలిసిన వారు చేశారా అన్న కోణంలో విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఓల్డ్ బోయిన్పల్లిలో పలు ఆలయాల్లో ఘనంగా ఆషాడ మాస బోనాలు

**బోనాలతో అమ్మ వారికీ ప్రత్యేక పూజలు**

ఆగష్టు 09, ఓల్డ్ బోయినపల్లి,హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :

తెలంగాణ రాష్ట్ర పండగ ఆషాడ మాస బోనాల పండగ, అందులో భాగంగా మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సికింద్రాబాద్ సర్కిల్ 3 లో గల ఓల్డ్ బోయినపల్లి 262 అండ్ 264 డివిజన్స్లో ఆషాడ మాస బోనాల పండగ భక్తుల బోనాల సమర్పణాల తో ఘనంగా నిర్వహించారు. పలు ఆలయాల్లో ఆలయ కమిటీ సభ్యులు, పూజారుల ఆధ్వర్యంలో మంత్రోచ్ఛరణాల మధ్య ఆడపడుచుల బోనాలు, ఘటలతో కన్నుల పండుగగా సాగింది. ఆదివారం ఉదయం నుండి మహిళలు ప్రత్యేకంగా వేప కొమ్మలతో, పసుపు, కుంకుమలతో బోనాన్ని అలంకరించి పసుపు బోనం, బెల్లం అన్నం వండి తలపై మోసుకుంటూ కాలినడకన దగ్గర్లో ఉన్న ఎల్లమ్మ,పోచమ్మ, మైసమ్మ, ముత్యాలమ్మ అమ్మ వార్ల ఆలయాల్లో సమర్పిస్తారు. ఈ సందర్భంగా ఓల్డ్ బోయినపల్లి, హస్మాత్ పేట్ ప్రాంతాలలోని శ్రీ నల్ల పోచమ్మ దేవాలయం, శ్రీ పోచమ్మ దేవాలయం, మైసమ్మ దేవాలయాలకు, పలు అమ్మ వార్ల దేవాలయలకు ప్రత్యేక అలంకరణాలతో, విద్యుత్ వెలుగులతో ముస్తాబు చేసి ఘనంగా బోనాల ఉత్సవాన్ని పోతురాజుల నృత్యాలతో, అమ్మ వార్ల వేశాధారణాలతో ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో ఓల్డ్ బోయినపల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు, పూజారులు, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# జహీరాబాద్ లో ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**యూత్ కాంగ్రెస్ జెండా ఆవిష్కరించిన యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు పట్లోళ్ళ. నాగిరెడ్డి**

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 09, జహీరాబాద్: యూత్ కాంగ్రెస్ 66వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని పట్టణంలోని సుభాష్ గంజ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించిన జహీరాబాద్ అసెంబ్లీ అధ్యక్షులు పట్లోళ్ళ. నాగిరెడ్డి. అనంతరం కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం అసెంబ్లీ అధ్యక్షులు పట్లోళ్ళ. నాగిరెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. యువత రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుండాలని పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్తును నిర్మించడంలో యువత పాత్ర అత్యంత కీలకమని, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ యువతకు ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. యూత్ కాంగ్రెస్ నాయకులు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. యువజన కాంగ్రెస్ను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరేష్ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు జగదీశ్వర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, నరేష్ బబ్లూ, అసెంబ్లీ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, యన్.యస్. యూఐ అసెంబ్లీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ ఆయా మండలాల అధ్యక్షులు సునీల్, రాఘవేందర్ మరియు ఉపాధ్యక్షులు సమి, యూత్ కాంగ్రెస్ నాయకులు సంతోష్ రెడ్డి, రాంచంద్రా



రెడ్డి, సొయల్, అక్బర్, కుమ్మరి రాజు మరియు యూత్ కాంగ్రెస్ జిల్లా, అసెంబ్లీ, మండల నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ఆదివాసీ అస్తిత్వాన్ని కాపాడుకోవడమే అందరి బాధ్యత

**బూర్గుపహాడ్‌లో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు**

హైదరాబాద్ పల్స్, ఆగస్టు 09, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి :

ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం బూర్గుపహాడ్ గ్రామంలో ఆదివారం ఆదివాసీ నాయకపోడు సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంప్రదాయాలు, సంస్కృతి, ఆచారాలు, హక్కుల పరిరక్షణపై నాయకులు ప్రత్యేకంగా చర్చించారు. ఆదివాసీ సమాజానికి ప్రత్యేకమైన చరిత్ర, సంస్కృతి, జీవన విధానం ఉన్నాయని, తరతరాలుగా వస్తున్న సంప్రదాయాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నాయకులు పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో యువత తమ మూలాలను మరవకుండా ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఆదివాసీల సామాజిక, ఆర్థిక, విద్యా అభివృద్ధికి సంఘటితంగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలోని



సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ఐక్యంగా ముందుకు సాగాలని సూచించారు. ఆదివాసీ సమాజం అభివృద్ధి చెందాలంటే విద్యతో పాటు హక్కులపై అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ఆదివాసీ నాయకపోడు సేవా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దబ్బా శ్రీను, ఆదివాసీ నాయకులు చిర్ర శ్రీను, ఇటిక నాగయ్య, దబ్బా సాయికుమార్, ఇటిక నరేష్, దబ్బా అజయ్ కుమార్, దబ్బా శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదివాసీ ఐక్యతను మరింత బలోపేతం చేసి, నాయకపోడు సమాజ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.


## మల్లారెడ్డిపల్లిలో ఘనంగా యువజన కాంగ్రెస్ 66వ ఆవిర్భావ దినోత్సవం



హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 09, సిద్దిపేట జిల్లా: ఆదివారం రోజు యువజన కాంగ్రెస్ 66వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం వర్గల్ మండల్ మల్లారెడ్డిపల్లి గ్రామంలో జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా అనిల్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడానికి యువజన కాంగ్రెస్ కీలక భూమిక పోషించిందని, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి ఆధ్వర్యంలో యువతను ఏకతాటిపైకి తీసుకువచ్చి, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ సంఘటితంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు శశిభూషణ్ రెడ్డి,మట్ట సాయి కుమార్, సల్మాన్, బిట్ల నవీన్, నంద కుమార్, మహబూబ్, మాధవ్ రెడ్డి, ముకుంద్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ప్రసాద్, స్వామి, ప్రభుదాసు, మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రామచంద్రపురంలో ఘనంగా ఆషాఢ మాసం బోనాలు

**ఉత్సవంలో పాల్గొన్న పటాన్‌చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్: కాట శ్రీనివాస్ గౌడ్**





రామచంద్రపురం, హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 09 : రామచంద్రపురం: ఆషాఢ మాసం బోనాల పండుగను పురస్కరించుకుని రామచంద్రపురం డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో బోనాల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శ్రీ పోచమ్మ తల్లి ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాలకు స్థానిక మహిళలు, భక్తులు, యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శ్రీ పోచమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డివిజన్‌లోని పలు దేవాలయాలను సందర్శించి అమ్మవార్లకు హారతులు సమర్పించారు.ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, ఆషాఢ బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో, సిరిసంపదలతో జీవించాలని ఆకాంక్షించారు.

## కంటోన్మెంట్లో పలు ఆలయాల్లో ఆషాడ మాస బోనాల మహోత్సవం

**ప్రత్యేక అలంకరణాలతో పూజ కార్యక్రమాలు**

ఆగష్టు 09, బోయినపల్లి, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :



కంటోన్మెంట్లో ఆషాడ మాస బోనాల కార్యక్రమం కంటోన్మెంట్ నియోజకవర్గంలో కన్నుల పండుగగా నిర్వహిస్తారు. కంటోన్మెంట్ నియోజక వర్గంలోని బాపూజీ నగర్, రాం రెడ్డి కాలనీ, సీతారాంపురం, సౌజన్య కాలనీ, పలు కాలనీలలో, ఏరియాలలో ఘనంగా నిర్వహించారు. శ్రీ నల్ల పోచమ్మ,శ్రీ ముత్యాలమ్మ, శ్రీ నెల్లూరు పోచమ్మ, శ్రీ కట్ట మైసమ్మ అమ్మ వార్ల దేవాలయాల్లో ఉదయం నుండే మహిళలు బోనాలు సమర్పించారు. అమ్మ వారికీ స్వయంగా వండిన బోనాలను తలపై పెట్టుకొని ఆలయాలకు వచ్చి బోనాలను సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. ఆషాడంలో విష జ్వరాలనుండి, ప్రాణంతక వ్యాధుల నుండి అమ్మ వారికి పూజలు చేస్తే వ్యాధులు నయం అవుతావని నమ్మకం. కోరిన కోర్కెలు తీర్చే అమ్మ అందరిని చల్లగా చూడాలని, వర్షాలు సమృద్ధిగా పడాలని భక్తులు వేడుకున్నారు. ఈ బోనాల కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మదా మల్లికార్జున్, బి.ఆర్.ఎస్. నేత మన్నే కృశాంక్, పలు పార్టీల నేతలు,ఆలయ చైర్మన్లు, ఆలయ కమిటీ సభ్యులు, పూజారులు, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్వాన్ దర్బార్ మైసమ్మ అమ్మవారి బోనాల ఉత్సవాల్లో : మాద్రి పృథ్వీరాజ్




పటాన్చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 09 :
హైదరాబాద్ కార్వాన్ సబ్జీ మండి సమీపంలోని దర్బార్ మైసమ్మ దేవాలయాన్ని దర్శించుకున్న మాద్రి పృథ్వీరాజ్, పటాన్చెరు పట్టణానికి చెందిన మిత్రుడు లోక్నాథ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం లోక్నాథ్ కుటుంబం తరతరాలుగా దర్బార్ మైసమ్మ అమ్మవారికి బోనాలు, తొట్టెలు సమర్పించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా నిర్వహించిన తొట్టెల కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ప్రత్యేకంగా ఏనుగుపై తొట్టెలను ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి సమర్పించడం ఈ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. డప్పుల మోత, భక్తుల సందడి, సంప్రదాయబద్ధమైన తొట్టెల అలంకరణలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి. మన పూర్వీకుల నుంచి కొనసాగుతున్న బోనాలు, తొట్టెల వంటి తెలంగాణ సంప్రదాయాలను కాపాడుతూ భావితరాలకు అందించడం మనందరి బాధ్యత.

## రూ.54 కోట్ల విలువైన డ్రగ్స్ ముఠాను పట్టుకున్న యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసులు


### నిషేధిత 'మెఫిడ్రిన్' డ్రగ్‌ను తయారుచేసి అక్రమంగా మహారాష్ట్రకు తరలిస్తున్న ముఠా



హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 09, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి:
రాష్ట్రంలో విదేశీ స్థాయి డ్రగ్స్ ముఠా గుట్టు రట్టయింది. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల పరిధిలోని కొండమడుగు వద్ద భారీ స్థాయిలో మాదకద్రవ్యాల తయారీ, రవాణా ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. కొండమడుగు వద్ద జరిపిన దాడుల్లో ఏకంగా రూ.54 కోట్ల విలువైన 27 కిలోల మెఫిడ్రిన్ డ్రగ్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీంతో పాటు డ్రగ్ తయారీకి ఉపయోగిస్తున్న 40 కిలోల అసిటోన్ లిక్విడ్‌ను కూడా అధికారులు సీజ్ చేశారు.అయితే, ఈ అక్రమ డ్రగ్స్ ముఠాకు చెందిన చేతన్ మధుకర్, ముజామిల్ హాక్, అశోక్ గవాండే, రమణమూర్తి అనే నలుగురు సభ్యులను పోలీసులు అరెస్టు చేశారు. కాగా, ఈ కేసులో ప్రమేయం ఉన్న మరో ముగ్గురు ఎండీ అయూబ్, ప్రదీప్ ఠాకూర్, గోపాల్ సిర్పట్‌లు ప్రస్తుతం పరారీలో ఉన్నారు. దీంతో వారి కోసం స్పెషల్ టీమ్స్ గాలింపు చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. కొండమడుగులోని 'వేటుకూరి ల్యాబ్స్'లో అక్రమంగా మెఫిడ్రిన్ అనే మాదకద్రవ్యాన్ని తయారు చేసి, దానిని మహారాష్ట్రలోని నాగ్‌పుర్‌కు తరలిస్తున్నట్లుగా తమ ప్రాథమిక విచారణలో తేలిందని పోలీసులు వెల్లడించారు.

## సికింద్రాబాద్ లో స్నేహితుల దినోత్సవ వేడుకలు

### ఇండియన్ ఎయిర్‌లైన్స్ రిటైర్డ్ ఇంజనీర్లు, ఎగ్జిక్యూటివ్ల ఆధ్వర్యంలో



ఆగష్టు 09, సికింద్రాబాద్, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :
ఆదివారం సికింద్రాబాద్‌లోని రాయల్ రెవ్ హోటల్‌లో ఇండియన్ ఎయిర్‌లైన్స్ రిటైర్డ్ ఇంజనీర్లు మరియు ఎగ్జిక్యూటివ్‌లు స్నేహితుల దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 41 మంది ఇండియన్ ఎయిర్‌లైన్స్ రిటైర్డ్ ఇంజనీర్లు మరియు ఎగ్జిక్యూటివ్ సభ్యులందరు ఒకరికి ఒకరు స్నేహితుల దినోత్సవ శు భాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రతి సంవత్సరం ఆగస్టు నెల మొదటి వారంలో స్నేహానికి ప్రతికగా మరియు 1956 ఆగస్టు 1వ తేదీన ఇండియన్ ఎయిర్‌లైన్స్ ఏర్పడటానికి గుర్తుగా నిలుస్తుందని తెలిపారు.

## భానూరు బోనాల పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### ఆత్మీయ స్వాగతం పలికిన టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు




పటాన్చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 09 : ఆషాఢ మాసం పురస్కరించుకొని ఆదివారం పటాన్చెరు మండలం భానూరు గ్రామంలో నిర్వహించిన బోనాల పండుగలో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామదేవతల ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గ్రామానికి చేరుకున్న సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామ మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలతో తరలివచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన బోనాల వేడుకలతో భానూరు గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. గ్రామదేవతలను భక్తిశ్రద్ధలతో కొలవడం తెలంగాణ ప్రజల ఆచార సంప్రదాయాల్లో భాగమని పేర్కొన్నారు. బోనాల పండుగను ప్రజలంతా ఐక్యంగా, ఆనందోత్సాహాలతో జరుపుకోవడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గోపాల్, శ్యాంసుందర్ రెడ్డి, శ్రీనివాస్, శ్రీశైలం యాదవ్, రవీందర్ రెడ్డి, నరేందర్, సాగర్, శివయ్య, నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశలు చూపి విత్తనాలు అమ్మారు.. పంట చేతికొచ్చేసరికి రైతుల కంట కన్నీరు.!

### బేయర్ విత్తనాల దిగుబడిపై ఎల్లంపేట రైతుల ఆవేదన


హైదరాబాద్ పల్స్, ఆగస్టు 09, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి :
అధిక దిగుబడితో రైతుల ఆదాయం పెరుగుతుందని ఆశ చూపించి వరి విత్తనాలు విక్రయించారని, తీరా పంట చేతికొచ్చేసరికి ఆశించిన దిగుబడిలో సగం కూడా రాకపోవడంతో తీవ్రంగా నష్టపోయామని మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామానికి చెందిన రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. బేయర్ కంపెనీకి చెందిన వరి విత్తనాలతో నష్టపోయామని ఆదివారం ఆరోపిస్తూ బాధిత రైతులు మరిపెడ పోలీస్‌స్టేషన్‌ను, సంబంధించిన వ్యవసాయ శాఖను ఆశ్రయించారు. విత్తనాల విక్రయ సమయంలో ఒక్క క్వింటాకు సుమారు రూ.14 వేల వరకు ధర లభిస్తుందని, ఎకరానికి ఐదు క్వింటాళ్ల నుంచి పన్నెండు క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని రైతులకు ఆశ చూపినట్లు బాధితులు తెలిపారు. ఈ మాటలను నమ్మిన రైతులు విత్తనాలు కొనుగోలు చేసి సాగు చేపట్టారు. ఒక్కో ఎకరానికి విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీలతో కలిపి సుమారు రూ.30 వేల నుంచి రూ.40 వేల వరకు పెట్టుబడి పెట్టినట్లు చెప్పారు. పంట బాగా పండితే పెట్టుబడి పోను మంచి ఆదాయం వస్తుందని ఆశించిన




రైతులకు చివరకు నిరాశే మిగిలిందని తెలిపారు. ఎకరానికి ఐదు నుంచి పన్నెండు క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని చెప్పగా, వాస్తవంగా కొన్ని పొలాల్లో కేవలం రెండు క్వింటాళ్ల వరకు మాత్రమే దిగుబడి వచ్చిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో పెట్టిన పెట్టుబడులు సైతం తిరిగి రాక అప్పుల భారం పెరిగిందని వాపోతున్నారు. ఈ సందర్భంగా రైతు గండి అంబరీష్ మాట్లాడుతూ, అధిక దిగుబడి వస్తుందనే నమ్మకంతో కంపెనీ విత్తనాలను కొనుగోలు చేసి సాగు చేశామని తెలిపారు. కంపెనీ ప్రతినిధులు చెప్పిన మాటలను నమ్మి ఎకరానికి వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టామని, పంట చేతికొచ్చిన తర్వాత పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరానికి ఆశించిన స్థాయిలో దిగుబడి రాకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు రైతులకు ముందుగా ఇచ్చిన హామీలను కంపెనీ ప్రతినిధులు నిలబెట్టుకోవాలని అంబరీష్ డిమాండ్ చేశారు. విత్తనాల నాణ్యతపై వ్యవసాయ శాఖ అధికారులు సమగ్రంగా విచారణ చేపట్టి, పంట దిగుబడి ఎందుకు తగ్గిందో శాస్త్రీయంగా నిర్ధారించాలని కోరారు. రైతులకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ వ్యవహారంలో మేనేజర్ సురేష్, సూపర్‌వైజర్ ఉపేందర్, ఆర్గనైజర్ యూడ్‌పుల్ సింగ్‌లపై రైతులు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తమ ఫిర్యాదుపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన బిల్లులు, విత్తనాల ప్యాకెట్లు, సాగు వివరాలు, పంట దిగుబడికి సంబంధించిన ఆధారాలను అధికారులకు అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. తమకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని రైతులు స్పష్టం చేశారు.

## మమతా బెనర్జీ వాహనంపై దాడి.. రాళ్లు, బురదతో విరుచుకుపడిన నిరసనకారులు


హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 09, కలకత్తా:
పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీకి ఊహించని షాక్ తగిలింది. ఉత్తర 24 పరగణాల జిల్లాలోని బీజ్‌పూర్ పరిధిలో ఇవాళ లాకప్‌లో మృతి చెందిన టీఎంసీ కార్యకర్త బిర్జా కేఓట్ కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్తున్న క్రమంలో ఆమె వాహనంపై గుంపుగా వచ్చిన నిరసనకారులు దాడికి పాల్పడ్డారు.మమతా కాన్వాయ్‌ని అడ్డుకున్న నిరసనకారులు 'చోర్.. చోర్' అంటూ నినాదాలు చేస్తూ.. ఆమె వాహనంపైకి రాళ్లు, పాదరక్షలు, నీళ్ల



బాటిళ్లు, బురదను ఇలా దొరికింది దొరికినట్లుగా విసిరారు. అయితే, ఈ షాకింగ్ ఘటనపై టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు చూస్తుండగానే అసాంఘిక శక్తులు తన కారుపైకి పెద్ద పెద్ద రాళ్లను విసిరారని తెలిపారు. వాహనంపై దాడి తీవ్ర స్థాయిలో జరిగిందని ఆరోపించారు. ఒకవేళ తాను కారు అద్దాలు గనుక తెరిచి ఉంటే, తలే పగిలిపోయేదని, ప్రాణాలు కోల్పోయేవారని పేర్కొన్నారు. అయితే, ఈ కుట్ర వెనుక పోలీసుల నిర్లక్ష్యం, ప్రత్యర్థి పార్టీల ప్రమేయం ఉందని మమతా బెనర్జీ సంచలన ఆరోపణలు చేశారు.

## పాకిస్థాన్‌లో లష్కరే తొయిబా కమాండర్ అనుమానాస్పద మృతి

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 09 :
పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌లోని కుబా మసీదు వద్ద నిషేధిత ఉగ్రవాద సంస్థ లష్కరే తొయిబా సీనియర్ కమాండర్ ఖారీ సయీద్ అబ్దుల్ అజీజ్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఒక కొత్త రెస్టారెంట్‌లో భోజనం చేసిన అనంతరం ప్రార్థనల కోసం మసీదుకు వచ్చిన ఆయన, అకస్మాత్తుగా గేటు వద్దే కుప్పకూలి ప్రాణాలు కోల్పోయాడు. మృతికి గల కచ్చితమైన కారణాలు ఇంకా వెల్లడి కాలేదు. జమ్మూ కాశ్మీర్‌లో భద్రతా దళాలతో జరిగిన ఎదురుకాల్పుల్లో హతమైన ఉగ్రవాదుల కుటుంబాలకు ఆర్థిక, ఇతర సహాయ సహకారాలు అందించే విభాగానికి ఖారీ సయీద్ బాధ్యుడిగా వ్యవహరిస్తున్నాడు.పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ వ్యాప్తంగా గత మూడేళ్లలో తమ సంస్థకు చెందిన దాదాపు 30 మంది సభ్యులను "అపరిచిత వ్యక్తులు" హతమార్చారని లష్కరే అగ్రనేత రిజ్వాన్ హనీఫ్ సంచలన వ్యాఖ్యలు చేసిన కొద్దిరోజుల వ్యవధిలోనే ఈ ఘటన జరగడం గమనార్హం. 2008 ముంబై దాడుల వెనుక ఉన్న ఈ ఉగ్రవాద సంస్థలోని కీలక నేతలు వరుసగా ప్రాణాలు కోల్పోతుండటం పాకిస్థాన్‌లోని ఉగ్రవాద నెట్‌వర్క్‌లో తీవ్ర భయాందోళనలు రేకెత్తిస్తోంది. ఈ మృతిపై స్థానిక పోలీసులు విచారణ జరుపుతున్నారు.



# రష్యా నుంచి భారత్‌కు నేరుగా రైలు? ఇక హార్ముజ్ ఇబ్బందులకు చెక్!

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 09 :
భారత్-రష్యాల మధ్య సంబధాలకు శతాబ్దాలుగా చారిత్రక నేపథ్యం ఉంది. వాణిజ్యం నుంచి వ్యూహాత్మక సంబంధాల వరకు ఈ రెండు దేశాల మధ్య సుసంపన్నమైన చరిత్ర ఉంది. కేవలం రక్షణ, ఇందన రంగాలకే పరిమితం కాకుండా వాణిజ్య బంధాన్ని తదుపరి స్థాయికి తీసుకెళ్లేందుకు మాస్కో ఓ సంచలన ప్రతిపాదనను ముందుకు తీసుకొచ్చింది. రష్యా నుంచి నేరుకగా హిందూ మహాసముద్రం వరకు రైల్వే మార్గాన్ని నిర్మించడం ద్వారా ఇండియాతో భూమార్గ అనుసంధానాన్ని పెంచుకోవాలని భావిస్తోంది. ఈ విషయాన్ని రష్యా ఉప ప్రధాని మారత్ ఖుస్నుల్లిన్ ప్రభుత్వ వార్తా సంస్థ టాస్‌కు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో చర్చించారు. హిందూ మహాసముద్రానికి రైల్వే మార్గాన్ని నిర్మించడాన్ని రష్యా పరిగణనలోకి తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఇటువంటి ప్రత్యామ్నాయ రైలు నెట్‌వర్క్, ప్రస్తుతం ఉన్న సముద్ర మార్గాలపై ఆధారపడటాన్ని తగ్గించడంలో సహాయపడుతుందని రష్యా విశ్వసిస్తోంది.ప్రస్తుతం రష్యా, భారత్ మధ్య అత్యధిక వాణిజ్యం బోస్పరస్, హార్ముజ్ జలసంధి వంటి కీలకమైన సముద్ర మార్గాల ద్వారానే జరుగుతోంది. హార్ముజ్ జలసంధి ప్రపంచంలోని అత్యంత కీలకమైన చమురు, గ్యాస్ వాణిజ్య మార్గాలలో ఒకటి. అయితే ప్రపంచ చమురు రవాణాలో 25 శాతం, ఎల్ఎన్జీ(ద్రవీకృత సహజ



వాయువు) రవాణాలో 20 శాతం ఈ సముద్ర మార్గం గుండానే జరుగుతాయి. అమెరికా, ఇరాన్ దేశాల మధ్య యుద్ధం కారణంగా సముద్రం మార్గం ద్వారా వెళ్లే వాణిజ్య నౌకల భద్రతపై ఆందోళనలు పెరిగాయి. ఈ నేపథ్యంలో రష్యా తన వాణిజ్యం కోసం ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తోంది.

ఏఏ దేశాల గుండా ఈ రైలు మార్గం వెళ్తుంది?

ప్రతిపాదిత రైల్వే నెట్వర్క్ రష్యా నుంచి బయలుదేరి మధ్య ఆసియా, పశ్చిమాసియా దేశాలైన తుర్క్‌మెనిస్తాన్, ఇరాన్, ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్ దేశాల గుండా హిందూ మహాసముద్రాన్ని చేరుకునేలా ప్రణాళికలు రచిస్తున్నారు. ఈ మార్గం అందుబాటులోకి వస్తే ఇండియాకు రవాణా అయ్యే సరుకుల సమయం, వ్యయం గణనీయంగా తగ్గుతాయి. భూమార్గం, సముద్రమార్గాల కలయికతో కూడిన ఈ నెట్వర్క్ దక్షిణాసియా, మధ్య ఆసియా దేశాలకు సరికొత్త ఆర్థిక, వాణిజ్య అవకాశాలను అందిస్తుంది.

రష్యాకు ఇండియాతో స్నేహం ఎందుకు ముఖ్యం?

భారతదేశం రష్యాకు ఓ ముఖ్యమైన వాణిజ్య భాగస్వామి. ఇంధనం, రక్షణ, ఇతర రంగాలలో ఇరు దేశాల మధ్య దీర్ఘకాలంగా వాణిజ్య సంబంధాలు ఉన్నాయి. ఇండియాకు ప్రత్యక్ష, సురక్షితమైన భూమార్గ అనుసంధానాన్ని అభివృద్ధి చేయడం ఇరు దేశాల మధ్య వాణిజ్యాన్ని మరింతగా పెంచగలదు. ఈ ప్రతిపాదన రష్యా, ఇండియాకు ముఖ్యమైనది మాత్రమే కాకుండా, మధ్య ఆసియా, ఇరాన్ వంటి దేశాలకు కూడా కొత్త వాణిజ్య అవకాశాలను అందించగలదు.

ఈ ప్రాజెక్టుకు భారీగా నిధులు అవసరం.

అటువంటి రైల్వే నెట్‌వర్క్‌ను నిర్మించడం సులభం కాదు. అనేక దేశాల గుండా వెళ్లే ఈ మార్గానికి గణనీయమైన పెట్టుబడి, భద్రతా చర్యలు, వివిధ దేశాల మధ్య దీర్ఘకాలిక సహకారం అవసరం. రష్యా నిర్మాణ రంగం ఆర్థిక అవసరాల గురించి కూడా మారత్ ఖుస్నుల్లిన్ చర్చించారు. రష్యా నిర్మాణ పరిశ్రమకు ప్రతి సంవత్సరం సుమారు 1 ట్రిలియన్ రూబుల్స్ అదనపు పనిని నిర్వహించే సామర్థ్యం ఉందని, అయితే దీనికి రాబోయే ఐదేళ్లపాటు దీర్ఘకాలిక ఆర్థిక సహాయం అవసరమవుతుందని ఆయన పేర్కొన్నారు. అటువంటి నిధులతో రష్యా ఈ మౌలిక సదుపాయాలను సమర్థవంతంగా నిర్మించగలదు.

# ఆషాఢ బోనాలు.. ఉజ్జయిని మహంకాళీ అమ్మవారికి కిషన్‌రెడ్డి మొక్కులు



హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 09, తెలంగాణ బ్యూరో :
హైదరాబాద్ ఆషాఢ బోనాల వేడుకలను పురస్కరించుకొని ఆదివారం సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్నట్లు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడి పంటలతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు ఆయన చెప్పారు. అమ్మవారు అందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు ప్రసాదించాలని మనసారా కోరుకున్నట్లు వివరించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు పేర్కొన్నారు.

కట్ట మైసమ్మను దర్శించుకున్న రాంచందర్‌రావు..

బోనాల పర్వదినం సందర్భంగా మల్కాజిగిరిలోని ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయాన్ని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అమ్మవారి దివ్య ఆశీస్సులు పొందినట్లు పేర్కొన్నారు. అనంతరం మల్కాజిగిరిలోని సఫిల్‌గూడ కట్ట మైసమ్మ అమ్మవారిని దర్శించుకొన్నట్లు చెప్పారు. మహంకాళి అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఇంటా శక్తి, సిరిసంపదలు, ఆనందం వెల్లివిరియాలని ప్రార్థించినట్లు రాంచందర్‌రావు పేర్కొన్నారు.

# కుతూరుతో సహ ఇంటి నుండి వెళ్ళిపోయిన మహిళా

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 09, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి: ఆదివారం రోజున ఉదయం 08:00గంటలకు కుతూరుతో సహ ఇంటి నుండి వెళ్ళిపోయిన మహిళా, రాజపేట ఎస్ఐ ఎండి. తక్కియుద్దీన్ మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం. బొంత హేమ, వయస్సు 29సం.రాలు చల్లుర్ గ్రామం, రాజపేట మండలం, తప్పిపోయిన మహిళకు, చల్లుర్ గ్రామం రాజపేట మండలం బొంత విజయ్ తో వివాహం అయింది వారికి ముగ్గురు పిలలు. రెండు సంవత్సరల క్రితం విజయ్ విద్యుత్ షాక్ కు గురై మృతి చెందినాడు, అప్పటి నుండి హేమ తన పిల్లలతో కలసి తన అత్త మామ లతో ఉంటున్నది. శనివారం రోజున హేమ తన అత్త కనకమ్మ లకు మద్య జరిగిన కుటుంబ గోడవల కారణంగా హేమ తన రెండోవా కూతురి హాని వయస్సు 07 సంవత్సరములు తీసుకొని ఎవ్వరికీ ఏమి చెప్పకుండా ఆదివారం రోజున ఉదయం సుమరు 08:00 గంటలకు ఇంటి నుండి బయలుదేరి ఎటో వెళ్ళిపోయినది. ఈ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఆచూకీ నిమిత్తం దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ ఎండి. తక్కియుద్దీన్ తెలిపారు

# 1947లో భారత్‌లోనే కలవాల్సిన దుబాయ్! మన పాస్‌పోర్ట్‌తో అరబ్ ప్రజలు..!


హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 09, సెంట్రల్ డెస్క్ :
నేడు ప్రపంచంలోనే అత్యంత విలాసవంతమైన మెగా సిటీగా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లో కీలకమైన వ్యాపార కేంద్రంగా దుబాయ్ వెలుగుగొందుతోంది. అయితే, సరిగ్గా 1947 స్వాతంత్ర్య సమయానికి ముందు చరిత్ర ఇంకో మలుపు తిరిగి ఉంటే... నేడు దుబాయ్ భారతదేశంలోనో లేదా పాకిస్తాన్‌లోనో ఒక భాగంగా ఉండేది. వినడానికి ఆశ్చర్యంగా అనిపించినా, ఇది ముమ్మాటికీ నిజమంటున్నారు ప్రముఖ చరిత్రకారుడు శామ్ డాల్రింపుల్. ఆయన రాసిన 'ష్యాటర్డ్ ల్యాండ్స్' పుస్తకం ఆధారంగా వెలుగులోకి వచ్చిన ఈ నిజాలు ప్రస్తుతం అంతర్జాతీయ వ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చనీయాంశమవుతున్నాయి.ఢిల్లీ కేంద్రంగా సాగిన అరబ్ పాలకుల పాలన ఒకప్పుడు అరబ్ ప్రాంతాలు నేరుగా బ్రిటన్ రాజధాని లండన్ నుంచి కాకుండా, బ్రిటిష్ ఇండియా రాజధాని అయిన ఢిల్లీ నుంచే పాలించబడేవి. పర్షియన్ గల్ఫ్ పరిధిలోని అనేక అరబ్ సంస్థానాలు, రక్షణ ప్రాంతాలు వైస్రాయ్ ఆఫ్ ఇండియా ఆధీనంలో పనిచేసేవి. 1889 నాటి అప్పటి చట్టాల ప్రకారం కువైట్, అడెన్, అబుదాబి వంటి ప్రాంతాలను చట్టబద్ధంగా భారతదేశంలో భాగంగానే భావించేవారు. ఎంతలా అంటే, అబుదాబి పేరు భారత్‌లోని స్వదేశీ సంస్థానాల అధికారిక జాబితాలో ఉండేది. అలాగే అప్పట్లో అక్కడి ప్రజలకు 'ఇండియన్ ఎంపైర్ పాస్‌పోర్ట్'లను సైతం జారీ చేసేవారు.

లినెహ్రూ సర్కార్ వద్దన్నాక తీరిన ఆశలు:లి

1947లో భారత్, పాకిస్తాన్‌లు విడిపోతున్న తరుణంలో, బ్రిటీష్ అధికారుల ముందు ఒక పెద్ద ప్రశ్న వచ్చి పడింది. భారత్ వీడి వెళ్తున్న దొరలు, పర్షియన్ గల్ఫ్ లోని ఈ అరబ్ ప్రాంతాల బాధ్యతను కాబోయే భారత ప్రభుత్వానికి లేదా పాకిస్తాన్‌కు అప్పగిద్దామని భావించారు. అయితే, ఆ సమయంలో ఢిల్లీలోని భారత అధికారులు, అప్పటి పాలకులు గల్ఫ్ వ్యవహారాలపై పెద్దగా ఆసక్తి చూపలేదు. సముద్రం దాటి ఉన్న ఆ ప్రాంతాలను నిర్వహించడం భారత్‌కు పెద్దగా ప్రయోజనకరం కాదని భావించడంతో, ఈ ప్రతిపాదనను పక్కన పెట్టేశారు.

ఏప్రిల్ 1న తెగిపోయిన బంధం:

భారత ప్రభుత్వం నుంచి ఆసక్తి లేకపోవడం, మరోవైపు అరబ్ ప్రజలను భారతీయులు లేదా పాకిస్తానీయుల




పాలన కిందకు తీసుకురావడం సరికాదని భావించిన బ్రిటీష్ ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. భారత్‌కు స్వాతంత్ర్యానికి కొద్ది నెలల ముందు, అంటే 1947 ఏప్రిల్ 1న, గల్ఫ్ ప్రాంతాలను బ్రిటిష్ ఇండియా పరిపాలన నుంచి పూర్తిగా వేరు చేసింది. ఒకవేళ ఆనాడు మన పాలకులు గల్ఫ్ ప్రాంతాలను భారత్‌లో కలిపేందుకు అంగీకరించి ఉంటే, నేటి పశ్చిమ ఆసియా భౌగోళిక స్వరూపం, గల్ఫ్ దేశాల తలరాత , భారత్ ఆర్థిక స్థితి పూర్తిగా వేరొకలా ఉండేవి.

# వృద్ధులే సైబర్ కేటుగాళ్ల టార్గెట్..!



**19 నెలల్లో రూ.102 కోట్లు స్వాహా..**
**ట్రేడింగ్, డిజిటల్ అరెస్టుల పేరుతో భారీ మోసాలు**
**అప్రమత్తతే రక్షణ అంటున్న పోలీసులు**
**1930 నంబర్‌లో ఫిర్యాదు చేయాలని సూచన**
**హైదరాబాద్ పోలీస్ కమిషర్ వీసీ సజ్జనార్**

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 09, సెంట్రల్ డెస్క్ :
వృద్ధాప్యంలో దన్నుగా ఉంటుందని జీవితకాలం చేసిన పొదుపు చేస్తూ కూడబెట్టిన సొత్తును కేటుగాళ్లు గద్దల్లా తన్నుకుపోతున్నారు. మీరు ఈ నేరానికి పాల్పడ్డారంటూ బెదిరింపులకు దిగుతూ.. లేకుంటే అధిక లాభాలు వస్తాయని ఎరవేస్తూ మాయమాటలు చెప్పి సీనియర్ సిటిజన్ల ఖాతాలను లూటీ చేస్తున్నారు. హైదరాబాద్‌లో గత 19 నెలల్లో 60 ఏళ్లు పైబడిన వారిపై నమోదైన 403 సైబర్ నేరాల్లో బాధితులు కోల్పోయిన మొత్తం ఏకంగా రూ.102.02 కోట్లు. ఒక్కో కేసులో లక్షల నుంచి కోట్ల వరకు సొమ్ము పోగొట్టుకుంటున్న వృద్ధుల సంఖ్య ఆందోళన కలిగిస్తోంది.

పార్ట్‌టైమ్ ఉద్యోగం పేరిట..

జూబ్లీహిల్స్‌కు చెందిన 75 ఏళ్ల విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగికి వాట్సాప్‌లో పార్ట్‌టైమ్ ఉద్యోగం పేరిట పరిచయం ఏర్పరచుకున్న కేటుగాళ్లు.. తొలుత చిన్నచిన్న టాస్కులు ఇచ్చి డబ్బులు చెల్లించారు. ఆ తర్వాత టెలిగ్రామ్ గ్రూపులో చేర్చి ఫారిన్ ఎక్స్ఛేంజ్ ట్రేడింగ్‌లో భారీ లాభాలు వస్తాయంటూ నమ్మించారు. నకిలీ లాభాలను తెరపై చూపిస్తూ విత్‌డ్రా, ప్రాసెసింగ్ ఛార్జీల పేరుతో విడతలవారీగా రూ.96 లక్షలు కాజేశారు. మరో ఘటనలో 70 ఏళ్ల విశ్రాంత గెజిటెడ్ అధికారి పోలీసుల పేరుతో జరిగిన మోసానికి బలయ్యారు. ముంబయి పోలీసు అధికారి అనూప్‌కుమార్ శర్మగా పరిచయం చేసుకున్న వ్యక్తి.. తనపై మనీలాండరింగ్ కేసు నమోదైందని, అరెస్టు చేస్తామని బెదిరించాడు. నకిలీ పత్రాలతో భయపెట్టి బ్యాంకు ఖాతాల తనిఖీ పేరిట ఒకే ఆర్టీజీఎస్ లావాదేవీలో రూ.85 లక్షలు బదిలీ చేయించుకున్నాడు.

ట్రేడింగ్ మోసాలే పెద్ద దెబ్బ:

వృద్ధులను దెబ్బతీస్తున్న మోసాల్లో ట్రేడింగ్ ఫ్రాడ్ ఎక్కువగా ఉన్నాయి. 19 నెలల్లో నమోదైన 113 కేసుల్లో రూ.55.88 కోట్లకు పైగా నష్టం వాటిల్లింది. షేర్ మార్కెట్, ఫారెక్స్ ట్రేడింగ్‌లో భారీ లాభాలు వస్తాయంటూ నకిలీ యాప్‌లు, వాట్సాప్, టెలిగ్రామ్ గ్రూపులతో వల వేస్తున్నారు. డిజిటల్ అరెస్టుల పేరుతో 69 కేసుల్లో రూ.31.93 కోట్లు పోయాయి. సీబీఐ, ఈడీ, పోలీసులు, నార్కోటిక్స్, కస్టమ్స్ అధికారులమంటూ వీడియో కాల్స్ చేసి బెదిరిస్తున్నారు. ఓటీపీ మోసాల్లో 115 కేసులు నమోదై రూ.4.94 కోట్లు, ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్స్‌లో 22 కేసులకు సంబంధించి రూ.2.79 కోట్లు నష్టపోయారు. వృద్ధుల ఒంటరితనాన్ని ఆసరాగా చేసుకుని డేటింగ్ ఫ్రాడ్స్, హనీట్రాప్స్‌కూ పాల్పడుతున్నారు. గత 19 నెలల్లో నమోదైన ఏడు కేసుల్లో రూ.70.11 లక్షలకు పైగా మోసం జరిగింది. సోషల్ మీడియా, డేటింగ్ యాప్‌లలో పరిచయం పెంచుకుని.. అత్యవసర ఖర్చులు, గిఫ్ట్‌ల కస్టమ్స్ డ్యూటీ పేరుతో డబ్బులు దండుకుంటున్నారు.

తగ్గుతున్న కేసులు.. అప్రమత్తత పెంచాలి:

పోలీసుల అవగాహన కార్యక్రమాలతో వృద్ధులపై నమోదవుతున్న సైబర్ నేరాలు కొంతమేర తగ్గాయి. 2025లో 285 కేసుల్లో రూ.71.81 కోట్ల నష్టం జరగగా.. 2026 జనవరి నుంచి జులై 31 వరకు 118 కేసులు నమోదై రూ.30.20 కోట్ల నష్టం వాటిల్లింది. నెలకు సగటు కేసుల సంఖ్య 24 నుంచి 17కు తగ్గింది. ఫిర్యాదు అందిన వెంటనే బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేయడం, నగదు రికవరీకి చర్యలు తీసుకోవడం కూడా నష్టాన్ని తగ్గించడంలో కీలకంగా మారింది. అయితే, కుటుంబ సభ్యుల పర్యవేక్షణ లోపం కూడా వృద్ధులను మోసగాళ్లకు సులభమైన లక్ష్యంగా మారుస్తోందని దర్యాప్తులో తేలింది. తల్లిదండ్రులు ఎలాంటి ఫోన్ కాల్స్ చేస్తున్నారు? ఎవరితో బ్యాంకు లావాదేవీలు జరుపుతున్నారు? అనుమానాస్పదంగా లేదా భయాందోళనలో ఎందుకు ఉన్నారు? అనే విషయాలను పిల్లలు ఎప్పటికప్పుడు గమనించాలని పోలీసులు సూచిస్తున్నారు.

బ్యాంకర్ల అప్రమత్తతతో అడ్డుకట్ట:

వృద్ధులు అకస్మాత్తుగా ఫిక్స్‌డ్ డిపాజిట్లు రద్దు చేయడం, అపరిచిత ఖాతాలకు పెద్ద మొత్తాల్లో ఆర్టీజీఎస్, నెఫ్ట్ చేయడం వంటి సందర్భాల్లో బ్యాంకు సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. లావాదేవీ ఉద్దేశాన్ని తెలుసుకుని కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందించడం ద్వారా పలు మోసాలను అడ్డుకున్న ఘటనలు ఉన్నాయి. సీనియర్ సిటిజన్లు పెద్ద మొత్తాల లావాదేవీలకు పరిమితులు విధించుకోవడం, అనుమానాస్పద లావాదేవీలపై కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడం మంచి పరిణామమని పోలీసులు చెబుతున్నారు.

డిజిటల్ అరెస్ట్ అనేది లేదు..

దేశ చట్టాల్లో 'డిజిటల్ అరెస్ట్' అనే విధానమే లేదని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్ స్పష్టం చేశారు. ఏ ప్రభుత్వ దర్యాప్తు సంస్థ ఫోన్ లేదా వీడియో కాల్ ద్వారా బెదిరించి డబ్బులు అడగదని తెలిపారు. వాట్సాప్, టెలిగ్రామ్‌లో వచ్చే పార్ట్‌టైమ్ ఉద్యోగాలు, అధిక లాభాల ట్రేడింగ్ ఆఫర్లను నమ్మవద్దని సూచించారు. పెట్టుబడి పెట్టే ముందు సంస్థ సెబీ వద్ద నమోదైందో లేదో పరిశీలించాలని, విత్‌డ్రా పేరుతో అదనపు పన్నులు, రుసుములు చెల్లించవద్దని హెచ్చరించారు. బ్యాంకు వివరాలు, ఓటీపీ, ఆధార్, పాన్ వివరాలను ఎవరికీ చెప్పొద్దన్నారు. అనుమానాస్పద కాల్స్, బెదిరింపులు వచ్చినా భయపడకుండా వెంటనే 1930 నేషనల్ సైబర్ హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని, సూచించారు. మోసం జరిగిన వెంటనే ఫిర్యాదు చేస్తే 'గోల్డెన్ అవర్'లో నగదును ఫ్రీజ్ చేసి తిరిగి రాబట్టే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని సీపీ వివరించారు.

# చిలుకోడు నుంచి ఖమ్మం అండర్-16కు దూసుకెళ్లిన యువ క్రికెట్ ప్రతిభ

### ఆల్‌రౌండర్ ఆటతీరుతో ఆకట్టుకుంటున్న నక్క రామ్‌చరణ్, సమ్మెట ఉదయ్‌కుమార్



హైదరాబాద్ పల్స్, ఆగస్టు 09, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:
మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం చిలుకోడు గ్రామానికి చెందిన యువ క్రికెటర్లు నక్క రామ్‌చరణ్, సమ్మెట ఉదయ్ కుమార్ తమ ప్రతిభతో గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. క్రికెట్‌పై ఉన్న ఆసక్తిని లక్ష్యంగా మార్చుకుని నిరంతరం సాధన చేస్తూ అంచెలంచెలుగా ముందుకు సాగుతున్న వీరు ఇప్పుడు ఖమ్మం బీవీఎస్ అండర్--16 జట్టుకు ఎంపికై తమ ప్రతిభకు మరో మెట్టు ఎక్కారు. గ్రామీణ ప్రాంతాల్లో పెద్దగా క్రీడా వసతులు అందుబాటులో లేకపోయినా పట్టుదలతో సాధన చేయడం, ఆటపై ఉన్న మక్కువను కొనసాగించడం ద్వారా రామ్‌చరణ్, ఉదయ్‌కుమార్ మంచి గుర్తింపు తెచ్చుకుంటున్నారు. బ్యాటింగ్ తో పాటు బౌలింగ్‌లోనూ రాణిస్తూ ఆల్‌రౌండర్ ప్రతిభను ప్రదర్శించడం వీరి ప్రత్యేకతగా నిలుస్తోంది. జట్టుకు అవసరమైన సమయంలో తమ ఆటతో సహకరిస్తూ సహచరుల్లోనూ స్ఫూర్తి నింపుతున్నారు. ప్రస్తుతం ఖమ్మం బీవీఎస్ అండర్--16 జట్టు విజయవాడ జట్టుతో వేపకుంట్ల మైదానంలో పోటీపడుతోంది. ఈ పోటీలో ఖమ్మం జట్టు తరఫున రామ్‌చరణ్, ఉదయ్‌కుమార్ తమ ప్రతిభను ప్రదర్శిస్తూ జట్టు విజయానికి తోడ్పడాలని క్రీడాభిమానులు ఆకాంక్షిస్తున్నారు. గ్రామాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పాటు స్థానికంగా క్రీడా మైదానాలు, శిక్షణ సదుపాయాలు, పోటీ అవకాశాలు మరింత పెరగాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. యువత చదువుతో పాటు క్రీడలపై దృష్టి సారిస్తే వ్యక్తిగతంగా ఎదగడంతో పాటు గ్రామానికి, మండలానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావచ్చని పేర్కొంటున్నారు. రామ్‌చరణ్, ఉదయ్‌కుమార్‌లు ప్రస్తుతం సాధిస్తున్న విజయాలను మరింత ముందుకు తీసుకెళ్లి జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించాలని, భవిష్యత్తులో ఉన్నత స్థాయి క్రికెటర్లుగా ఎదిగి చిలుకోడు గ్రామం పేరును క్రీడా రంగంలో నిలబెట్టాలని గ్రామస్థులు, తల్లిదండ్రులు, క్రీడాభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

# కేటీఆర్.. నువ్ జల ఉద్యమం చేయాల్సిన పని లేదు.. ప్రజలే నీకు జల సమాధి కడతరు.!

**భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి**

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 09, వెబ్ డెస్క్: జల ఉద్యమం చేస్తామని కేటీఆర్ అంటున్నారని.. తెలంగాణ ప్రజలు ఆల్రెడి బీఆర్ఎస్ పార్టీని జల సమాధి చేశారని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి కేటీఆర్‌కు కౌంటరిచ్చారు. ఏపీ ప్రభుత్వం పెట్టిన జీఆర్ఎంబీ మీటింగ్‌కు వెళ్లి వారి ప్రతిపాదనలను వ్యతిరేకించాలా వద్దా అని ప్రశ్నించారు. రోజా ఇంట్లో కేసీఆర్ చేపల పులుసు తిని రాయలసీమను రతనాల సీమ చేస్తామని అనలేదా? అని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీకి, సీఎం రేవంత్ రెడ్డికి చంద్రబాబుతో అవగాహన ఉందని దుష్ప్రచారం చేసి ప్రజల్లో సెంటిమెంట్ రెచ్చగొట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. ఈమేరకు ఆయన ఆదివారం ఎక్స్ వేదికగా మాట్లాడారు.ఏపీ ప్రభుత్వం జీఆర్ఎంబీ మీటింగ్ పెట్టింది. ఆ మీటింగ్ కు వెళ్లి ఏపీ ప్రతిపాదనలను వ్యతిరేకించాలా వద్దా? కేసీఆర్ రాయలసీమ వెళ్లి రోజా ఇంట్లో చేపల పులుసు తిని రాయలసీమను రతనాల సీమ చేస్తామని అనలేదా? జగన్‌ను ప్రజా



భవన్‌కు పిలిచి బిర్యానీ పెట్టి గోదావరిలో మిగులు జలాలు ఉన్నాయని కేసీఆర్ అన్నారు అని చామల పేర్కొన్నారు.

ఆదాయం తెచ్చేందుకే హిల్ట్ పాలసీ..

ప్రభుత్వానికి ఆదాయం తేవాలనే నిర్ణయంలో భాగంగానే సీఎం రేవంత్ రెడ్డి హిల్ట్ పాలసీ తెచ్చారు. కేటీఆర్ తన దగ్గర ఉన్న రియల్ ఎస్టేట్ వాళ్ళతో హైడ్రాకు వ్యతిరేకంగా కోర్టులో కేసులో వేయిస్తున్నారు. కృష్ణా జలాలు, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ పార్టీకి లేదు. కృష్ణాలో తెలంగాణకు 299 టీఎంసీల వాటాను ఒప్పుకున్నది బీఆర్ఎస్ కాదా? కేటీఆర్ ప్రతి అంశాన్ని రాజకీయం చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఏం చేసినా దాన్ని రాజకీయ కోణంలో చూస్తున్నారు అని ఎంపీ చామల మండిపడ్డారు.

బీఆర్ఎస్ పిల్ల పార్టీ..

బీఆర్ఎస్ పదేళ్లల పాలనలో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసింది. కేటీఆర్, హరీష్ రావు మాటలను తెలంగాణ ప్రజలు పట్టించుకోరు. కాంగ్రెస్ పార్టీకి 140 ఏళ్ల చరిత్ర ఉంది. బీఆర్ఎస్ పార్టీ పిల్ల పార్టీ. ఎలక్షన్లు, కలెక్షన్ల కోసమే కేసీఆర్ పార్టీ పెట్టారు. తెలంగాణ రాష్ట్రం కోసం, ప్రజల కోసం కాదు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారు. మిగులు రాష్ట్రాన్ని కేసీఆర్ చేతిలో పెడితే కేసీఆర్ అప్పుల రాష్ట్రంగా మార్చారు. బీఆర్ఎస్ పార్టీకి కాళేశ్వరం ప్రాజెక్టుపై ఉన్న ప్రేమ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుపై ఎందుకు లేదు? కేటీఆర్ పిచ్చి మాటలు బంద్ చేయాలి అని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి హెచ్చరించారు

# నేటితో ముగియనున్న ఎస్ఐఆర్ గడువు.. ఇప్పటికీ తిరిగిరాని 74 లక్షల ఎన్యుమరేషన్ ఫారాలు!

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 09, తెలంగాణ బ్యూరో :
రాష్ట్రంలో ఓటర్ల ప్రత్యేక సవరణ జాబితా గడువు సోమవారంతో ముగియనుంది. ఇప్పటికీ సుమారు 20 శాతం ఎన్యుమరేషన్ ఫారాలు అందలేదని ఎలక్షన్ కమిషన్ వెల్లడించింది. ఓటర్లు వివరాలు నింపి ఇచ్చిన ఎన్యుమరేషన్ ఫారాలను ఎప్పటికప్పుడు డిజిటలైజేషన్ చేస్తున్నారు. ప్రస్తుత జాబితా ప్రకారం రాష్ట్రంలో 3,38,26,448 మంది ఓటర్లు ఉండగా 2,64,11,118 మంది ఎన్యూమరేషన్ ఫారాలు డిజటలైజేషన్ పూర్తయ్యాయి. గడువు ముగుస్తున్న నేపథ్యంలో ఎన్యుమరేషన్ ఫారాలు తిరిగి ఇవ్వని వారు వెంటనే సమర్పించాలని ఎన్నికల అధికారులు కోరారు. ఈ ఫారాలు తిరిగి ఇచ్చిన ఓటర్ల పేర్లు మాత్రమే ముసాయిదా జాబితాలో ఉంటాయని స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలో ఇప్పటివరకు ఎన్యుమరేషన్ ఫారాలు తిరిగి ఇవ్వని 74 లక్షల మంది ఓటర్ల పేర్లు గల్లంతయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. ఇందులో ఒక్క హైదరాబాద్ క్యూర్ పరిధిలోనే 40 శాతం ఓట్లు ఉన్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 20 శాతం ఓట్లు తగ్గిపోయే అవకాశం ఉన్నట్లు సమాచారం. వీరిలో మరణించినవారు, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారితో పాటు డూప్లికేట్ ఓట్లు సుమారు 60 లక్షల వరకు గుర్తించారు. ఈనెల 17న ఓటర్ల ముసాయిదా జాబితాను ఈసీ ప్రకటించనుంది. సెప్టెంబర్ 16 వరకు అభ్యంతరాలను స్వీకరించనున్నారు. నోటీసులు, క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కార ప్రక్రియ ఈనెల 17 నుంచి అక్టోబర్ 15 వరకు ఉంటుంది. అక్టోబరు 19న తుది జాబితాను విడుదల చేస్తారు.

ఓట్లు గల్లంతయ్యేది ఈ జిల్లాల్లోనే..

సర్ ఫారాలను ఇంకా సమర్పించకపోవడంతో పెద్ద సంఖ్యలో ఓట్లు గల్లంతయ్యే అవకాశం ఉంది. ముఖ్యమంగా హైదరాబాద్‌లో 58.41శాతం, మేడ్చల్‌లో 63.79 శాతం, రంగారెడ్డిలో 64.82 శాతం ఓటర్లు మాత్రమే ఎన్యూమరేషన్ ఫారాలను




నింపి వెనక్కి ఇచ్చారు. హైదరాబాద్ జిల్లాలో 47,36,669 మంది ఓటర్లు ఉండగా 27,66,767 మాత్రమే ఎన్యూమరేషన్ ఫారాలు ఇవ్వగా, మేడ్చల్‌లో 29,79,130 ఓటర్లకుగాను 19 లక్షల వరకే ఎన్యూమరేషన్ ఫారాలు వెనక్కి వచ్చాయి. ఇక రంగారెడ్డిలో 36,99,743 మంది ఓటర్లు ఉండగా 23,98,99 మంది తిరిగి ఇచ్చారు. అంటే హైదరాబాద్‌లో 19 లక్షలు, రంగారెడ్డిలో 13 లక్షలు, మేడ్చల్‌లో 10 లక్షలకు పైగా ఓట్లు తగ్గిపోనున్నాయి

# నా అల్లుడు మోసగాడు.. నా కూతురుతో పాటు 25 మంది మహిళలకు వివాహం చేసుకున్నాడు: బీజేపీ ఎమ్మెల్యే



హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 09, ఉత్తరప్రదేశ్ :
రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఓ ఎమ్మెల్యే అల్లుడు నకిలీ ఐడీలతో 25 మంది యువతులను పెళ్లి చేసుకోవడం సంచలనంగా మారింది. ఈ ఘటన గురించి స్వయంగా ఎమ్మెల్యేనే మీడియాకు చెప్పడంతో అంతా షాక్ కు గురయ్యారు. వివరాల్లోకి వెళితే.. ఉత్తరప్రదేశ్‌లోని సీతాపూర్ జిల్లా సేవతా అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన బీజేపీ ఎమ్మెల్యే జ్ఞాన్ తివారీ తన అల్లుడు ప్రఖార్ త్రివేది పై సంచలన ఆరోపణలు చేశారు. పెద్ద రియల్ ఎస్టేట్ వ్యాపారినని నమ్మించి 2024లో తన కుమార్తె ప్రజ్ఞను వివాహం చేసుకున్న ప్రఖార్, తీవ్ర మోసాలకు పాల్పడ్డాడని తెలిపారు. వివాహం తర్వాత అతడి ప్రవర్తనపై అనుమానం రావడంతో సోషల్ మీడియా, ఇతర మార్గాల ద్వారా విచారించగా విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయని తెలిపారు.అతడు వేర్వేరు పేర్లు, నకిలీ గుర్తింపు కార్డులు బోగస్ సోషల్ మీడియా ప్రొఫైల్ ను ఉపయోగించి ఇప్పటివరకు సుమారు 25 మంది మహిళలను/యువతులను మోసం చేసి పెళ్లి చేసుకున్నట్లు ఎమ్మెల్యే ఆరోపించారు. ఈ ఘరానా మోసంపై లక్నోలోని సుశాంత్ గోల్ఫ్ సిటీ పోలీస్ స్టేషన్‌లో ఎమ్మెల్యే జ్ఞాన్ తివారీ ఫిర్యాదు చేశారు. ప్రఖార్ త్రివేదితో పాటు ఈ కుట్రల్లో భాగస్వామిగా ఉన్న అతడి తండ్రి అనుజ్ త్రివేదిపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని లోతైన దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది.

# కేంద్రం కొత్త స్కీమ్ షురూ...ఇక నుంచి పెండతో తయారుచేసే బయోగ్యాస్‌తో నడవనున్న కార్లు

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 09, సెంట్రల్ డెస్క్ :
కాలుష్య రహిత ఇంధన వినియోగంలో భారత్ మరో ముందడుగు వేస్తోంది. పెట్రోల్‌లో ఇథనాల్ బ్లెండింగ్ సక్సెస్ తర్వాత ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం దృష్టి కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ) లేదా బయో-సీఎన్‌జీపై పడింది. వ్యవసాయ వ్యర్థాలు, పశువుల పేడ, మున్సిపల్ చెత్త నుంచి క్లీన్ ఫ్యూయల్‌ను తయారు చేసే లక్ష్యంతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర క్యాబినెట్ భారీ పథకానికి ఆమోదముద్ర వేసింది. దేశీయ సీబీజీ ఉత్పత్తిని రాబోయే పదేళ్లలో ఏకంగా పదింతలు పెంచేందుకు రూ.23,731 కోట్ల బడ్జెట్‌తో నేషనల్ సర్క్యులర్ బయో ఎనర్జీ స్కీమ్ అయిన 'గోబర్-ధన్' ను ప్రకటించింది. ఈ పథకం 2026-27 ఆర్థిక సంవత్సరం నుంచి 2035-36 వరకు అమల్లో ఉంటుంది. అసలు బయో-సీఎన్‌జీ అంటే ఏమిటి? ఇది సీఎన్‌జీ కారు ఓనర్లకు, రైతులకు ఎలా ఉపయోగపడుతుందో చూద్దాం.

బయో-సీఎన్‌జీ అంటే ఏంటి? సాధారణ సీఎన్‌జీకి దీనికి తేడా ఏంటి?

భూగర్భంలోని శిలాజ ఇంధన నిల్వల నుంచి సహజ వాయువును వెలికితీసి కంప్రెస్ చేస్తే వచ్చేది సాధారణ సీఎన్‌జీ. అదే వ్యవసాయ వ్యర్థాలు, పేడ తదితర సేంద్రియ వ్యర్థాలను ప్రాసెస్ చేయడం ద్వారా బయోగ్యాస్ ఉత్పత్తి అవుతుంది. ఆ వాయువులోని మలినాలను తొలగించి మిథేన్ శాతాన్ని పెంచి దాన్ని కంప్రెస్ చేస్తే కంప్రెస్డ్ బయోగ్యాస్ లేదా బయో-సీఎన్‌జీ తయారవుతుంది. కెమికల్ ప్రాపర్టీస్ పరంగా చూస్తే సీబీజీ, సీఎన్‌జీ రెండూ దాదాపు ఒకటే. సాధారణ సీఎన్‌జీ వాడే చోటల్లా ఈ బయో-సీఎన్‌జీని నిస్సంకోచంగా వాడుకోవచ్చు.


సీఎన్‌జీ కారు ఓనర్లకు లాభమేంటి?

కార్లలో బయో-సీఎన్‌జీ వాడటానికి ఇంజిన్‌లో ఎలాంటి మార్పులు చేయాల్సిన అవసరం లేదు. ఇప్పుడున్న సీఎన్‌జీ పంపుల ద్వారానే ఈ గ్యాస్‌ను కూడా సరఫరా చేయవచ్చు. ట్యాంక్‌లో సాధారణ సీఎన్‌జీ, బయో-సీఎన్‌జీ రెండింటినీ కలిపి కూడా వాడుకోవచ్చు. రాబోయే రోజుల్లో బయో-సీఎన్‌జీ ఉత్పత్తి పెరిగితే.. ఇంధన కొరత తీరుతుంది. అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు పెరిగినా మన దగ్గర సీఎన్‌జీ ధరలు స్థిరంగా ఉండే అవకాశం ఉంటుంది.

గోబర్-ధన్ పథకం ఎలా పనిచేస్తుంది?

ఈ రూ.23,731 కోట్ల పథకం కింద కేంద్రం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.

గ్యారెంటీ కొనుగోలు:



బయో-సీఎన్‌జీ ప్లాంట్లు ఉత్పత్తి చేసే గ్యాస్‌ను కొనుగోలు చేసేలా సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌లకు ప్రభుత్వం టార్గెట్లు పెట్టింది. 2026-27 నాటికి 3%, ఆ తర్వాత 5% వరకు తప్పనిసరిగా సీబీజీ కొనుగోలు చేయాలి.

స్థిరమైన ధర:

ఉత్పత్తిదారులకు భరోసా కల్పించేందుకు ఎంఎంబీటీయూ కు రూ. 2,110 చొప్పున 10 ఏళ్ల పాటు స్థిరమైన ధరను ప్రభుత్వం నిర్ణయించింది.

ఆర్థిక సాయం, పైప్‌లైన్లు:

కొత్త బయో-సీఎన్‌జీ ప్లాంట్లు పెట్టేవారికి, పాతవాటిని విస్తరించే వారికి మూలధన సాయం అందుతుంది. ఎంఎస్‌ఎంఈలకు క్రెడిట్ గ్యారెంటీ ఇవ్వడంతో పాటు, ప్లాంట్ల నుంచి పంపిణీ నెట్‌వర్క్‌కు గ్యాస్‌ను తరలించే పైప్‌లైన్ల నిర్మాణానికి కూడా నిధులు మంజూరు చేస్తారు.

రైతులకు డబుల్ ధమాకా:

పొలాల్లో మిగిలిపోయే వ్యర్థాలు, పశువుల పేడను ఇన్నాళ్లూ తగలబెట్టడమో, ఊరికే పారేయడమో చేసేవారు. ఇప్పుడు వాటిని బయో-సీఎన్‌జీ ప్లాంట్లకు అమ్మడం ద్వారా రైతులకు అదనపు ఆదాయం సమకూరుతుంది. ఈ ప్రక్రియలో వ్యర్థాలు కాల్చడం తగ్గుతుంది కాబట్టి కాలుష్యం అదుపులోకి వస్తుంది. పైగా, ఈ ప్లాంట్ల నుంచి వచ్చే బై-ప్రొడక్ట్‌ను సేంద్రియ ఎరువుగా వాడుకోవచ్చు.

# పసిపాప ప్రాణాల కోసం ఖమ్మం నగరంలో విద్యార్థుల మానవతా యాత్ర

హైదరాబాద్ పల్స్, ఆగస్టు 09, ఖమ్మం జిల్లా ప్రతినిధి:
చదువుకోవాల్సిన వయసులో ఓ పసిపాప ప్రాణాలను కాపాడేందుకు విద్యార్థులు మానవతా బాట పట్టారు. తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామానికి చెందిన ఐదేళ్ల చిన్నారి కశ్విక అరుదైన వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న హవీలా, న్యూ ఎరా పాఠశాలల విద్యార్థులు స్పందించారు. చిన్నారి వైద్యానికి భారీగా నిధులు అవసరమవుతున్న నేపథ్యంలో ఆదివారం ఖమ్మం నగరంలోని వివిధ ప్రాంతాల్లో విద్యార్థులు విరాళాల సేకరణ చేపట్టారు. దుకాణాలు, వ్యాపార సంస్థలు, ప్రజలను కలిసి కశ్విక పరిస్థితిని వివరిస్తూ తమకు సాధ్యమైనంత సహాయం అందించాలని



కోరుతున్నారు. తమ చిన్న వయసులోనే ఓ పసిపాప కోసం వీధుల్లోకి వచ్చి సహాయం కోరుతున్న విద్యార్థుల చొరవ పలువురి హృదయాలను కదిలిస్తోంది. “మా వంతు మేము చేస్తున్నాం.. మీరు కూడా చేయూతనివ్వండి.. కశ్విక ప్రాణాలను కాపాడేందుకు కలిసి నిలుద్దాం” అంటూ నగరవాసులకు విజ్ఞప్తి చేస్తున్నారు. విద్యార్థుల మానవతా ప్రయత్నానికి స్పందిస్తున్న పలువురు దాతలు, వ్యాపారులు తమవంతు సహాయం అందిస్తున్నారు. చిన్నారి చికిత్స పూర్తయ్యే వరకు మరింత మంది దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందిస్తే కశ్వికకు కొత్త జీవితం అందించే అవకాశం ఉంటుందని విద్యార్థులు పేర్కొన్నారు. పుస్తకాలు పట్టాల్సిన చేతులు విరాళాల కోసం చాచడం కాదు.. ఓ పసిపాప ప్రాణాలను కాపాడేందుకు సమాజం తలుపు తట్టడం. విద్యార్థుల ఈ మానవతా స్ఫూర్తి ఖమ్మం నగరానికి ఆదర్శంగా నిలుస్తోంది.

# అమ్మవారిని దర్శించుకున్న టీఆర్పీ చీఫ్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

**పీర్జాదిగూడలో వైభవంగా బోనాల జాతర...**

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 09, తెలంగాణ బ్యూరో : పీర్జాదిగూడ నగరపాలక సంస్థ పరిధిలో బోనాల జాతర మహోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా స్థానిక అమ్మవారి ఆలయాన్ని తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు అర్చకులు, కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు.అనంతరం తీన్మార్ మల్లన్న అమ్మవారికి



ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీక అని కొనియాడారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బంధారపు నర్సయ్య గౌడ్, స్టేట్ ఆఫీస్ కోఆర్డినేటర్ లింగమ్ యాదవ్, సీనియర్ నాయకులు రంగన్న, యూత్ జనరల్ సెక్రెటరీ వీరమల్ల అనిల్, యూత్ వింగ్ వైస్ ప్రెసిడెంట్ వెంకటేష్ గౌడ్ మరియు పెద్ద సంఖ్యలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

# క్విట్ ఇండియా స్ఫూర్తితో ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్ శ్రేణులు పునరంకితం కావాలి

**స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల స్ఫూర్తితో ప్రజల కోసం నిరంతరం పోరాడాలి.**

**రేవంత్ రెడ్డి- మహేష్ కుమార్ గౌడ్ - మిద్దెల జితేందర్ సూచనలతో ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి.**

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 09, తెలంగాణ బ్యూరో : భారత స్వాతంత్ర్య ఉద్యమంలో చారిత్రాత్మక ఘట్టమైన క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తితో నేటి తరం ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని గాంధీభవన్ వేదికగా దరిపల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు. 1942 ఆగస్టు 9న మహాత్మా గాంధీజీ ఇచ్చిన “క్విట్ ఇండియా” పిలుపుతో దేశవ్యాప్తంగా ప్రజలు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించారని, “చేయండి లేదా చావండి” అనే నినాదంతో వేలాది మంది స్వాతంత్ర్య సమరయోధులు దేశం కోసం త్యాగాలు చేశారని గుర్తుచేశారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే మనకు స్వాతంత్ర్యం లభించిందని, వారి ఆశయాలను నేటి తరానికి అందించాల్సిన బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలపై ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ సూచనలు, పిలుపుల మేరకు కాంగ్రెస్ శ్రేణులు ప్రజల్లో స్వాతంత్ర్య ఉద్యమ చరిత్ర, రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య హక్కులపై విస్తృతంగా అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. క్విట్ ఇండియా ఉద్యమం కేవలం బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటం మాత్రమే కాదని, దేశ ప్రజల ఐక్యత, త్యాగం, ధైర్యం, పోరాట స్ఫూర్తికి ప్రతీక అని అన్నారు. నేటి యువత స్వాతంత్ర్య సమర చరిత్రను తెలుసుకుని దేశ ఐక్యత, సామాజిక సమానత్వం, రాజ్యాంగ పరిరక్షణ కోసం ముందుకు రావాలని కోరారు. అణగారిన వర్గాలు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ చారిత్రకంగా చేసిన పోరాటాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను కొనసాగిస్తూ ప్రజల కోసం, ప్రజాస్వామ్యం కోసం, రాజ్యాంగ పరిరక్షణ కోసం నిరంతరం



పనిచేయడమే వారికి అందించే నిజమైన నివాళి అని దరిపల్లి ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తి చిరస్థాయిగా నిలవాలి!

ప్రజాస్వామ్యం--రాజ్యాంగం--సామాజిక న్యాయం వర్ధిల్లాలి!

జై హింద్! వందే మాతరం! అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు దరిపల్లి ప్రవీణ్ కుమార్ తో పాటు వాజిద్, పిట్టల బాలరాజ్, సామల రవీందర్, గుమిడెల్లి రమేష్, అంకం రాజు పాల్గొన్నారు.

# ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 09, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భువనగిరి పట్టణంలోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం నుంచి సుమంగళి ఫంక్షన్ హాల్ వరకు యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ జెండాలు చేతబూని, నినాదాలు చేస్తూ పెద్ద సంఖ్యలో యువజన కాంగ్రెస్ శ్రేణులు ర్యాలీలో పాల్గొని ఉత్సాహాన్ని ప్రదర్శించారు. అనంతరం సుమంగళి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన సమావేశంలో నాయకులు పాల్గొని యువజన కాంగ్రెస్ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా



తీసుకెళ్లాల్సిన బాధ్యత యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, వాటి ద్వారా లబ్ధి పొందుతున్న ప్రజల వివరాలను సోషల్ మీడియా వేదికగా విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు ప్రస్తుత కాలంలో సోషల్ మీడియా ప్రజలకు సమాచారం చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తోందని, ప్రతి యువజన కాంగ్రెస్ కార్యకర్త సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండాలని దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ



కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడంలో యువజన కాంగ్రెస్ శ్రేణులు ముందుండాలని, పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. యువతే దేశానికి, రాష్ట్రానికి భవిష్యత్ నాయకత్వమని పేర్కొంటూ.. క్రమశిక్షణ, నిబద్ధత, ప్రజాసేవా భావంతో ప్రతి యువజన కాంగ్రెస్ కార్యకర్త పనిచేస్తే పార్టీ మరింత బలోపేతం అవుతుందని బీర్ల ఐలయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# పలు ఆలయాల బోనాల కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్



ప్రత్యేక పూజలు నిర్వహించిన ముద్దం నర్సింహ యాదవ్

ఆగష్టు 09, ఓల్డ్ బోయినపల్లి,హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :
ఆషాడ మాస బోనాల పండుగ సందర్భంగా ఓల్డ్ బోయిన్ పల్లి, హస్మత్ పేట్ డివిజన్లలోని పలు అమ్మవారి ఆలయాలను మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. అనంతరం ఆలయాల వద్ద భక్తులతో కలిసి బోనాల పండుగ వేడుకల్లో పాల్గొని, భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆషాఢ బోనాల పండుగ మన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు.

# రేణికుంటలో భక్తిశ్రద్ధలతో ఏకాదశి నగర సంకీర్తన



హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 09, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా, రాజపేట మండలం రేణికుంట గ్రామంలో ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మర్కుక్ శ్రీ పాండురంగ ఆశ్రమం ఆధ్వర్యంలో శ్రీ అదరాసుపల్లి శ్రీధర్ శర్మ పర్యవేక్షణలో రేణికుంటలోని అతి పురాతనమైన మహిమాన్వితమైన శ్రీ భవానీ శంకరస్వామి శివాలయం నుండి ఏకాదశి హరే రామ హరే కృష్ణ నామ నగర సంకీర్తన శ్రీ పరాభావ నామ సంవత్సర ఆషాడ బహుళ ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని ఆదివారం ఉదయం 5:30 నుండి రేణికుంటలోని పురవీదుల గుండా భక్తిశ్రద్ధలతో హరే రామ హరే కృష్ణ కీర్తన చేస్తు నగర సంకీర్తన నిర్వహించటం జరిగింది. ముందుగా ఆలయ అర్చకులు శ్రీ రేగొండ పాండురంగం ఏకాదశి పురస్కరించుకుని శ్రీ భవానీ శంకరస్వామి వారికి పంచామృతాలతో రుద్రాభిషేకం నిర్వహించటం జరిగింది. గ్రామంలోని పురవీదుల గుండా సంకీర్తన నిర్వహించి మరల శివాలయం వద్దకు చేరుకుని తదనంతరం ప్రసాదం నివేదన చేసి మంగళ నీరాజనం సమర్పించి భక్తులకు ప్రసాద వితరణ చేయటం జరిగింది. ఈ కార్యక్రమనికి ఆర్ఎస్ఎస్ కార్యకర్త సంస్కృత విభాగ్ శ్రీ భీష్మాచారి విచ్చెసి తమ అమూల్యమైన సందేశం తెలపటం జరిగింది

## రఘునాధపురంలో ఘనంగా కామిక ఏకాదశి పర్వదినం సందర్భంగా నగర సంకీర్తన



హైదరాబాద్ పల్స్ న్యూస్, ఆగస్టు 09, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం రఘునాధపురం గ్రామంలో, మర్కుకు శ్రీ శ్రీ శ్రీ యతివర భావానంద భారతి స్వామి వారి అనుగ్రహంతో శ్రీ విశ్వనాథ గురుదేవుల ఆశీస్సులతో శ్రీ అదరాసు శ్రీధర్ శర్మ వారి పర్యవేక్షణలో పాండురంగ ఆశ్రమం కేంద్రంగా నిర్వహిస్తున్న, శతకోటి హరే రామ నామ జప యజ్ఞం పురస్కరించుకొని, గ్రామ గ్రామానికి జరుగుతున్న ఏకాదశి నగర సంకీర్తనలో భాగంగా, రఘునాధపురం భగత్సేవా సమాజం శాఖ ఆధ్వర్యంలో ఆదివారం కామిక ఏకాదశి పర్వదినాన్ని పునస్కరించుకొని, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అత్యంత వైభవముగా హరే రామ నామ మంత్రాన్ని జపిస్తూ సంకీర్తన నిర్వహించి భగవాన్ నామం ప్రచారం గావించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సామల భాస్కర్, బింగి శివరాజ్, చేన్న బాలసిద్ధులు, మాడూరి సునంద, సామల రమేష్, రేగొండ వెంకటేశం, బెజగం ఆత్మలింగం, బిజ్జల ఈశ్వర్, వెంగల్ దాస్ నగేష్, పాము అంబదాసు లు పాల్గొన్నారు

Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.